## డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు

రాష్ట్రంలో బీసీ కులగణనకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం. రేపటిలోగా డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం ఆదేశం.బీసీ కులగణనపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మరోసారి స్పష్టం చేసిన సీఎం.కులగణనపై ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవన్న సీఎం.కోర్టు ఉత్తర్వుల మేరకు రేపటి లోగా డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం.


# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ – సోమవారం – 04 – నవంబర్ – 2024 సంపుటి : 8 సంచిక : 315 పేజీలు : 8 వెల : రూ.5

HYDERABAD | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | AMARAVATHI | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM




బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూసంఘాల ఆధ్వర్యంలో ఢాకాలో జరిగిన భారీ ర్యాలీ

## ఢిల్లీని కమ్మేసిన పొగమంచు

- ఢిల్లీలో ఆక్సిజన్ కోసం వెతుకులాట
- పూర్తిగా క్షీణించిన గాలి నాణ్యత
- అనారోగ్యం బారిన నగర వాసులు



2

## మహాపై ఫోకస్

పావులు కదుపుతున్న ప్రధాని



2



## అతి త్వరలో కొత్త విద్యుత్ పాలసీ..

### భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు

రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించేం దుకు 20000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ పాలసీ కోసం విద్యుత్ రంగంలో అపార అనుభవం ఉన్న నిష్ణాతులను, అనుభ వజ్ఞుల సలహాలతో ప్రణాళిక సిద్ధం చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడిం చారు.ఆదివారం పవర్ ప్లాంట్ రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిబంధనలను అనుసరించి గ్రీన్

...మిగతా 2లో

# సమస్యలకు చెక్

## భూ తగాదాలన్నీ పరిష్కరిస్తాం



పంచాయతీ సమరానికి గ్రీన్ సిగ్నల్ 2

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పరిపాలన సత్ఫలితాలనిస్తుంది. ప్రజలకు ఈ విషయం అర్థమవుతుంది. కానీ విపక్షాలకే ప్రజా సమస్యలపైన సరైన అవగాహన లేనందువల్లే ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా వాస్తవాలు గ్రహిస్తే ప్రజాక్షేత్రంలో ఉంటారు.లేని పక్షంలో ప్రజా తిరస్కరణకు గురువుతారు.

- మేధావులు,రైతుల సూచనలతో కొత్త ఆర్వోఆర్ చట్టం
- ధరణి ఇబ్బందులు తొలగిస్తాం : మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, నవంబర్ 3 (మనం న్యూస్) :** భూహక్కులపై సామాన్య రైతుల నుంచి భూస్వాముల వరకు ఎవరికి అపోహలకు తావు లేకుండా అన్ని సమస్యలకు చెక్‌పెట్టేలా కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని తెస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొత్త ఆర్వోఆర్ చట్టం ప్రజలకు అనుకూలంగా ఉంటుందన్నారు. అభద్రతలో ఉన్న లక్షలాది మంది రైతులకు ఇందిరమ్మ ప్రభుత్వం భరోసా కల్పించబోతోందని స్పష్టం చేశారు. 15 దేశాల్లో అమల్లో ఉన్న ఉత్తమ రెవెన్యూ విధానాలను అధ్యయనం చేసి కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని రూపొందించామన్నారు. అంతేకాకుండా ముసాయిదాపై సామాన్య రైతులు, మేధావుల నుంచి అభిప్రాయాలు సేకరించి వారి

...మిగతా 2లో



## ఝార్ఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి

- అక్రమ వలసదారుల సంఖ్య ఎక్కువ అవుతున్నందువల్ల గిరిజన జనాభా తగ్గిపోతుంది
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**రాంచీ, నవంబర్ 3(మనంన్యూస్):** ఝార్ఖండ్లోకి అక్రమంగా ప్రవేశిస్తున్న చొరబాటుదారులను తరిమికొడతామని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. సోరెన్ ప్రభుత్వ పాలనలో అక్రమవలసదారుల సంఖ్య ఎక్కువ అవుతున్నందు వల్ల సంతాల్ పరగణాలో గిరిజన జనాభా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భాజపా అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చొరబాటుదారులు ఆక్రమించుకున్న భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి చట్టం తెస్తుందని తెలిపారు.అక్రమార్కులు ఇక్కడికి వచ్చి ఆడబిడ్డలను ప్రలోభపెట్టి పెళ్లిళ్లు చేసుకొని భూములను ఆక్రమించుకుంటున్నారని షా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని అరికట్టకపోతే రాష్ట్ర సంస్కృతికి, ఉపాధికి, ఆడబిడ్డలకు భద్రత ఉండదని అన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫాం సివిల్ కోడ్) ప్రవేశపెడతామని.. అయితే గిరిజనులను దానికి దూరంగా

...మిగతా 2లో

## కిక్కిరిసిన యాదాద్రి

కార్తీక మాసం.. ఆపై ఆదివారం



ప్రముఖ పుణ్య క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకు భక్తులు కిక్కిరిశారు. కార్తీక మాసం ప్రారంభం కావడం, దానికి తోడు ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తులు వేలాదిగా స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయానికి విచ్చేశారు. కార్తీక దీపారాధన పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతం కోసం యాదాద్రికి భక్తులు పోటేత్తారు. దీంతో సత్యనారాయణ వ్రత మండపం భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. వ్రతాల అనంతరం ప్రధాన ఆలయంలో లక్ష్మీనరసింహ స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీతో యాదగిరి గుట్ట కొండ పరిసరాలు రద్దీగా మారాయి. భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు ఈవో భాస్కర్ రావు దేవస్థానం సిబ్బందిని, పోలీస్ సిబ్బందిని సమన్వయం చేస్తూ స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

(మనంన్యూస్), యాదాద్రి, నవంబర్ 3

### చెరువులోకి దూస్కపోయిన కారు

## ఎనమండుగురి జలసమాధి

**హైదరాబాద్, నవంబర్ 3(మనంన్యూస్):** ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. బలరాంపూర్‌లోకారు అదుపు తప్పి చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఎనిమిది మంది మతి చెందారు. చెరువులో మరో యువకుడు కనిపించకుండా పోగా అతడి మఋతదేహన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం తెలుసుకున్న రెస్క్యూ టీం అక్కడికి సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం శనివారం అర్థరాత్రి ప్రమాదం జరిగింది. మఋతుల్లో మహిళా ఉపాధ్యాయురాలు కూడా ఉంది. మహిళా ఉపాధ్యాయురాలు స్కార్పియో బుక్ చేసుకుని సూరజ్‌పూర్‌కు వెళ్తున్నట్లు సమయంలో కారులో మరికొందరు కూడా ఎక్కారు. మార్గమధ్యంలో రాత్రి భోజనం ముగించుకుని వెళుతుండగా.. రాజపూర్‌లోని బుధ బాగీచా సమీపంలో స్కార్పియో అదుపు తప్పి చెరువులోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకొని, డ్రైవర్ను బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం సమయంలో స్కార్పియో మొత్తం ఎనిమిది మంది ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దాదాపు గంటన్నర పాటు శ్రమించిన

...మిగతా 2లో



## భారత్ – అమెరికా భాగస్వామ్యం కీలకం

### డెమోక్రటిక్ పార్టీ నాయకుడు నీల్ మఖిజ

**మనం న్యూస్:** భారత్‌తో భాగస్వామ్యం అతి ముఖ్యమైందని కమలా హారిస్ గుర్తించారని డెమోక్రటిక్ నాయకుడు నీల్ మఖిజ పేర్కొన్నారు.ప్రపంచంలోనే భారత్-అమెరికా సంబంధాలు అత్యంత కీలకమైనవని డెమోక్రటిక్ పార్టీ నీల్ మఖిజ పేర్కొన్నారు. కమలా హారిస్ విజయం సాధిస్తే ఈ సంబంధాలను తర్వాతి దశకు తీసుకెళతారన్నారు. ఆమె ఇప్పటికే ఇరు దేశాల భాగస్వామ్యం ప్రాధాన్యాన్ని గుర్తించారన్నారు. ఆయన పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. హారిస్‌కు అత్యంత సన్నిహితుల్లో ఒకరిగా మఖిజాకు పేరుంది. ట్రంప్ ఇమ్మిగ్రేషన్ విధానాన్ని తీవ్రంగా విమర్శించే వ్యక్తిగా అతడికి పేరుంది. అమెరికా రక్షణ, పర్యావరణ వంటి ప్రపంచ సమస్యల విషయంలో భారత్‌తో కలిసి అమెరికా పనిచేయాల్సిన అవసరాన్ని హారిస్ గుర్తించారని మఖిజ వెల్లడించారు. అదే సమయంలో ట్రంప్ ప్రజాస్వామ్యానికి ముప్పు అని అభివర్ణించారు.

...మిగతా 2లో



## రైతులను రోడ్డెక్కించిన కాంగ్రెస్

- వడ్లు కొనుగోలు చేయట్లే
- రైతుల ఉసురు పోసుకుంటుండ్రు
- రైతులను రోడ్డెక్కించిన కాంగ్రెస్
- సొమ్మసిల్లిన సోయా రైతులు
- మాటలెక్కువ...పనులు తక్కువ
- పిట్టలదొర వేషంలో కాంగ్రెస్
- మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు



**హైదరాబాద్, నవంబర్ 3(మనంన్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి రైతులను రోడ్డుపై పడేశారని మాజీమంత్రి తన్నీరు హరీశ్రావు ఫైర్ అయ్యారు. వడ్లు కొనుగోలు చేయాలని రైతులు రోడ్డెక్కుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుందన్నారు. ఆంధ్రా నుంచి వచ్చి ఇక్కడి వడ్లని 1800 కి కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారని, మొక్కజొన్న కొనే నాధుడే లేడన్నారు. వర్షాలకు చాలా చోట్ల తడిశాయని, వాటిని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ఒక్క రోజైన ధాన్యం కొనుగోళ్లపై రివ్యూ చేశారా అంటూ ప్రశ్నించారు. రైతుల కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రైతు బంధు 15 వేలు ఇస్తామని చెప్పి ఉన్న రైతుబంధు కూడా ఇవ్వలేదని, ఇంకా 22 లక్షల మందికి తెలంగాణలో రుణమాఫీ కాలేదని, రుణమాఫీపై ఎన్నో కొర్రీలు పెట్టి 100 కారణాలు చెబుతున్నారని దుయ్యబట్టారు. రైతులకు రైతుబంధు ఇవ్వడానికి డబ్బులు లేవు అంటారని, లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసి సుందరీకరణ ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్, మంత్రులు ఇప్పటికైనా వడ్ల కొనుగోలు కేంద్రాల వద్దకి రావాని హితవు పలికారు. రైతుల సమస్యల్ని పట్టించుకోని

...మిగతా 2లో



# ఢిల్లీని కమ్మేసిన పోగమంచు

**న్యూఢిల్లీ, నవంబర్ 3(మనంన్యూస్):** ఢిల్లీలో రోజు రోజుకు వాయు కాలుష్యం పెరిగిపోతోంది. గాలి నాణ్యత పూర్తిగా క్షీణించిపోయింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ) 500 పాయింట్లుగా నమోదై కాలుష్య తీవ్రత రికార్డు స్థాయికి వెళ్లిపోయింది. గాలి కాలుష్యానికి తోడు ఢిల్లీ నగరాన్ని దట్టమైన పొగ మంచు కమ్మేయడంతో కనుచూపు తగ్గిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక, ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 507 పాయింట్లకు చేరితే ప్రమాదకర స్థాయి కాలుష్యంగా అధికారులు పరిగణిస్తారు. ఈ గాలి పీల్చితే ప్రజలకు శ్వాసకోశ సంబంధిత సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు చెప్తున్నారు. ఏక్యూఐ 500 పాయింట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన పరిమితికి 65 రెట్లు ఎక్కువ కావడం గమనార్హంగా చెప్పొచ్చు. అయితే, శనివారం రాత్రి 9 గంటలకు 327గా ఉన్న ఏక్యూఐ కేవలం 10 గంటల్లో ఆదివారం ఉదయానికల్లా 500 పాయింట్లు దాటడం ఢిల్లీ వాసులను తీవ్ర కలవరపరుస్తోంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారుతోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణించడంతో నగర వాసులు తీవ్ర అనారోగ్య సమసల్యకు గురికావాల్సి వస్తోంది.

# సుక్మా జిల్లాలో నక్సలైట్ల దాడి

### ఇద్దరు పోలీసులకు గాయాలు

**హైదరాబాద్, నవంబర్ 3(మనంన్యూస్):** ఛత్తీస్‌గఢ్‌లో సుక్మా జిల్లాలో పోలీసులపై నక్సలైట్లు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. జాగరగుండ గ్రామంలోని మార్కెట్లో పోలీసులు భద్రతా విధుల్లో ఉండగా ఈ సంఘటన జరిగింది. నక్సలైట్లు పదునైన ఆయుధాలతో ఇద్దరు సిబ్బందిపై దాడి చేసి, ఆపై తప్పించుకున్నారని ఒక పోలీసు అధికారి తెలిపారు. దాడి చేసిన వారి కోసం పోలీసులు అన్వేషణ ప్రారంభించారు. గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రిలో చేర్చారు.

### చెరువులోకి దూసుకుపోయిన కారు

# ఎనమండుగురి జలసమాధి

(మొదటి పేజీ తరువాయి)



తర్వాత జేసీబీ సాయంతో వాహనాన్ని బయటకు తీశారు. సెన్సార్ కారణంగా తలుపు లాక్ చేయబడింది. దాంతో ఎవరూ బయటకు వచ్చే అవకాశం లేకపోవడంతో అందరూ లోపలే చనిపోయారు. ఘటన సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యే కూడా రాత్రి ఆసుపత్రికి చేరుకున్నారు. అతి వేగం, డ్రైవర్ మద్యం సేవించడం ఈ ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు.

# మహా పై ఫోకస్

**న్యూఢిల్లీ, నవంబర్ 3(మనంన్యూస్):** మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంటోంది. అన్ని పార్టీలు కదనరంగంలోకి దిగాయి. జోరుగా ప్రచారాన్ని కొనసాగిస్తోన్నాయి. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో బహిరంగ సభలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచార కార్యక్రమాలపై దృష్టి పెట్టాయి. 288 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న మహారాష్ట్రలో నవంబర్ 20వ తేదీన పోలింగ్ షెడ్యూల్ అయింది. ఒకే విడతలో ఈ ప్రక్రియ పూర్తవుతుంది. అదే నెల 23వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలతో కలిపి అదే రోజున కౌంటింగ్ నిర్వహించనుంది ఈసీ. ఈ రెండు రాష్ట్రాల్లో ఎవరు అధికారంలోకి వస్తారనేది తేలేది అప్పుడే. ఈ క్రమంలో- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహారాష్ట్రంలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. రోడ్ షోలతో హోరెత్తించనున్నారు. దీనికి సంబంధించిన



షెడ్యూల్ను కూడా ఖరారు చేసింది మహారాష్ట్ర బీజేపీ. దాదాపుగా అన్ని జిల్లాల్లోనూ పర్యటించేలా షెడ్యూల్‌ను రూపొందించారు. ఈ నెల 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు అంటే వారం రోజుల పాటు ప్రధాని మోదీ బహిరంగ సభలు మహారాష్ట్రలో ఏర్పాటు కానున్నాయి. 11 చోట్ల బహిరంగ సభలను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తారు. మరి కొన్ని చోట్ల రోడ్ షోలను నిర్వహించనున్నారు. మహారాష్ట్ర బీజేపీ నాయకులతో విస్తృత సమావేశాల్లో పాల్గొంటారు. 8వ తేదీన ధూలేలో నిర్వహించబోయే బహిరంగ సభతో మోదీ ఎన్నికల ప్రచారానికి తొలి అడుగు పడుతుంది. అదే రోజున నాసిక్ సభలో ప్రసంగిస్తారు. 9వ తేదీన అకోలా, నాందెడ్లల్లో పర్యటిస్తారు. 12వ తేదీన చంద్రాపూర్, చిమూర్, షోలాపూర్, పుణేకు వెళ్తారు. పార్టీ నాయకులు, స్థానిక అభ్యర్థులతో కలిసి రోడ్ షో, బహిరంగ సభల్లో పాల్గొంటారు. 14వ తేదీన శంభాజీ నగర్, నవీ ముంబై, ముంబైల్లో మోదీ రోడ్ షో, బహిరంగ సభలు ఉంటాయి. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి సహా పలువురు కేంద్రమంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ కూడా మహారాష్ట్రలో సుడిగాలి పర్యటనలను నిర్వహించనున్నారు.

# రైతులను రోడ్డెక్కించిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ఆదిలాబాద్‌లో సోయాబీన్ రైతులకు రెండు నెలలైన డబ్బులు ఇవ్వట్లేదని, సిద్దిపేటలో 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలి కానీ ఇప్పటివరకు 800 మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా కొనలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మాటలెక్కువ చేతలు తక్కువ అని ఎద్దెవా చేశారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు శాపం.. గురుకులంలో విద్యార్థులు ఆసుపత్రి పాలైన ఘటనపై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన గురుకులానికి చెందిన 60 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారంటూ ప్రభుత్వంపై హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు



శాపమవుతున్నదని మండిపడ్డారు. సోకాల్ ప్రజా పాలనలో అభం శుభం తెలియని పిల్లల భవిష్యత్తు ఆందోళనకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 60 మంది విద్యార్థులు అస్వస్థత గురైతే ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు.

స్థానికంగా ఉన్న ఆసుపత్రుల్లో విడతల వారీగా విద్యార్థులను చేర్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప వారికి మెరుగైన వైద్యం అందించే ప్రయత్నం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.


వెంటిలేటర్ మీదకు చేరిన ఆ విద్యార్థిని పరిస్థితికి ఎవరు బాధ్యులు? అని ప్రశ్నించారు. సకాలంలో వైద్యం అందించడంలో ఎందుకు విఫలం అయ్యారు? అని ప్రభుత్వాన్ని గురుకుల యాజమాన్యాలను ప్రశ్నించారు. విద్యాశాఖ కూడా ముఖ్యమంత్రి దగ్గరే ఉంది అని గుర్తుచేశారు. రోజురోజుకి దిగజారుతున్న గురుకులాల ఖ్యాతిని నిలిపే ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటని తీవ్ర స్థాయిలో హరీష్ రావు మండిపడ్డారు.

# భారత్- అమెరికా భాగస్వామ్యం కీలకం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన చీకటి కార్యకలాపాల్లో పాల్గొనడాన్ని మనం చూశామన్నారు. కనీసం ఎన్నికల్లో ఓటు హక్కు కూడా లేనివారిని బలిపశువులు చేశారని ఆరోపించారు. దేశంలో సమస్యలకు వలసదారులనే ట్రంప్ సాకుగా చూపుతున్నారని తప్పుపట్టారు. అది వాస్తవం కాదని.. ఆయన కేవలం ఉద్రిక్తతలను రాజేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక వలస పాలసీలను కఠినతరం చేసి.. అతి భారీ స్థాయిలో వలసదారులను సాగనంపుతామంటున్నారని గుర్తు చేశారు. మఖాజి ప్రస్తుతం మాంటగోమెరీ కౌంటీ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. అంతేకాదు.. ఛైర్ ఆఫ్ ది బోర్డ్ ఆఫ్ ఎలక్షన్స్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. పెన్సిల్వేనియా చరిత్రలో ఆ పదవికి ఎన్నికైన అతి పిన్నవయస్కుడు ఆయనే. ఒక వేళ కమల హారిస్ ఎన్నికైతే అతడు ఆమె కేబినెట్లో కచ్చితంగా ఉంటాడని డెమొక్రాట్లు విశ్వసిస్తున్నారు.





# ఝార్ఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఉంచుతామన్నారు. రాంచీలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా 'సంకల్ప్ పత్ర' పేరుతో భాజపా మ్యానిఫెస్టో విడుదల చేశారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు భిన్నంగా భాజపా సంక్షేమ పథకాలను రూపొందిస్తోందని అన్నారు. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను మాట తప్పకుండా నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. పేపర్ లీక్లకు పాల్పడుతున్న వారిపై సీబీఐ, సిట్ సోదాలు నిర్వహించి, దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు భద్రత కల్పించడంలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ విఫలమయ్యారని మండిపడ్డారు. వారికి తగిన బుద్ధి చెప్పాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు భాజపాను గెలిపించాలని కోరారు.

# సెకండ్ క్యాపిటల్‌గా వరంగల్

కేంద్రం అనుమతిస్తే అందుబాటులోకి మామునూరు విమానాశ్రయం

వరంగల్ ను తెలంగాణ రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. కేంద్రం అనుమతి ఇస్తే మామునూరు విమానా శ్రయం త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు. వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. విమానాశ్రయంతో పాటు భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అమ్మవారి చెరువు కబ్జా చేసినవారిని వది లిపెట్టమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్వే చేయించి అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని స్పష్టం చేశారు.

వరంగల్ నగరాన్ని రాష్ట్రానికి రెండో రాజధానిగా తీర్చిదిద్దాలన్న సంకల్పం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ఇందుకు తగిన కార్యాచరణను రూపొందిస్తున్నట్లు పొంగులేటి గతంలోనే ప్రకటన చేశారు. గత సెప్టెంబర్ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లాలో జెండావిష్కరణ చేసిన ఆయన.. వరంగల్ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు.

# అతి త్వరలో కొత్త విద్యుత్ పాలసీ..

ఎనర్జీని అందించేందుకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, పవన విద్యుత్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

హుజూర్‌నగర్ నియోజకవర్గం గడ్డిపల్లిలో భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందు చెప్పినట్లే 2025మే నాటికి వైటీపీఎస్‌లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభిస్తామని తెలిపారు. 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని గ్రిడ్డుకు అనుసంధానం చేస్తామని అన్నారు. తెలంగాణవ్యాప్తంగా గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని చెప్పారు. అధికారిక అంచనాల ప్రకారం 2028-29 నాటికి 24,488 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవసరమని భట్టి వ్యాఖ్యానించారు. 2034-38 నాటికి 35,800 మెగావాట్ల విద్యుత్ రాష్ట్రానికి అవసరం ఉంటుందని అన్నారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు 20000 మెగావాట్ల విద్యుత్



ఉత్పత్తి లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఈ పాలసీ కోసం విద్యుత్ రంగంలో అపార అనుభవం ఉన్న నిష్ణాతులను, అనుభవజ్ఞుల సలహాలతో ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. శాసనసభలో చర్చలు జరిపి అందరి సహకారంతో ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. త్వరలో రాష్ట్రంలోకి బహుళ జాతి సంస్థలు పెద్ద ఎత్తున తరలి రాబోతున్నాయని తెలిపారు.వాటికి అనుగుణంగా విద్యుత్ అందించేందుకు ముందస్తు ప్రణాళికతో ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం..**

''పదేళ్లు కేసీఆర్ ప్రభుత్వం ఎస్ఎల్బీసీ సొరంగంలో ఒక్క కిలోమీటర్ కూడా పనులు చేయలేదు.. 20 నెలల్లో మా ప్రభుత్వంలో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం. భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపడుతున్నాం. మన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వసతులు కల్పిస్తున్నాం. మా ప్రభుత్వం ఒకే ఏడాది రూ.5 వేల కోట్లు కేటాయించి నిరుపేద పిల్లలపై మాకున్న చిత్తశుద్ధిని చాటాం. అద్భుతమైన తెలంగాణను ఆవిష్కరించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రిమండలి రోజుకు 18 గంటల పాటు పనిచేస్తున్నాం. ఈ రాష్ట్ర సంపద ప్రజలకు ఉపయోగపడాలి కానీ పాలకులు పంచుకోవడానికి కాదు'' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

### పంచాయతీ సమరానికి

# గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, మనం న్యూస్ 3:**

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల జాతరకు.. త్వరలోనే తెరలేవబోతోంది. కొత్త సంవత్సరంలోపే ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేందుకు సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. సర్పంచ్ ఎన్నికలకు డిసెంబర్ నెలలోనే ముహూర్తం ఫిక్స్ చేసినట్లు స్పష్టం చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి. 2025 జనవరి నెలలో గ్రామాలకు కొత్త సర్పంచ్లు వస్తారంటూ మీడియా చిట్‌చాట్లో స్పష్టం చేశారు. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధంకావాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశించారు. ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలు ఉంటాయని ఎస్ఈసీ స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని 12 వేల 751 గ్రామ పంచాయతీల పదవీకాలం ఈ ఏడాది జనవరిలోనే ముగిసింది. అప్పటి నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన నడుస్తోంది. పంచాయతీ ఎలక్షన్లు నిర్వహించకపోవటంతో రాష్ట్రానికి రావాల్సిన రూ.1,800 కోట్ల నిధులు కేంద్రవద్దే ఉండిపోయాయి. దీంతో సత్వరమే ఎన్నికలను నిర్వహించి, ఆ నిధులను తెచ్చుకోవాలని భావిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ. 2025లో నిర్వహించబోయే అన్ని ఎన్నికలకు ఓటర్ల ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే రూపొందించింది. మరోవైపు ఈనెల ఆరు నుంచి సమగ్ర కుల గణన ప్రారంభం కానుంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను త్వరలోనే ఎంపిక చేస్తామని ప్రకటించారు మంత్రి పొంగులేటి. దీన్నిబట్టి పంచాయతీ నగరాకు అధికార పార్టీ ఇప్పటికే సన్నద్ధమయినట్టు కనిపిస్తోంది.

రాష్ట్రంలో బీసీల లెక్క తేలాల్సిందే.. వాళ్లకు దక్కాల్సిన వాటా దక్కాల్సిందే అని ఎన్నికలకు ముందునుంచీ చెబుతూ వస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఆ దిశగానే సమగ్ర కులగణన చేపట్టింది. ప్రభుత్వం చేపట్టిన కులగణన నవంబర్ 30తో ముగియనుంది. ఆ రిపోర్ట్ ఆధారంగా స్థానిక ఎన్నికల రిజర్వేషన్లను ఖరారు చేసి స్థానిక ఎన్నికలను నిర్వహించనుంది రేవంత్ రెడ్డి సర్కార్. అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలు ఇవే కావడంతో వీటిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది కాంగ్రెస్ పార్టీ. ఎన్నికలకు ఇప్పటికే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్న అధికార పార్టీ..భారీ సంఖ్యలో తన మద్దతుదారులను గెలిపించుకునే వ్యూహంలో ఉంది.

రుణమాఫీ కార్యక్రమంతో పాటు సంక్షేమ పథకాలు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పంచాయతీ ఎన్నికల్లో కలిసొస్తాయన్న ధీమాతో ఉంది అధికారపార్టీ. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటిన బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లోనూ పట్టు నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్లో సత్తాచాటిన కారుపార్టీ.. పంచాయతీ ఎన్నికల్లో విజయంతో గ్రామీణ ప్రాంతాల్లోనూ తమ బలం తగ్గలేదని నిరూపించుకోవాలనుకుంటోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి భారాన్ని ఈ ఎన్నికల్లో దించుకోవాలన్న వ్యూహంతో ఉంది అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలం పుంజుకున్న బీజేపీకి కూడా పంచాయతీ, స్థానిక సంస్థలు సవాలుగా మారబోతున్నాయి. క్షేత్రస్థాయిలోనూ బలం ఉందని నిరూపించుకోవాలంటే స్థానిక సంస్థల్లో కూడా సత్తా చాటాల్సి ఉంటుంది. ఒకరికిద్దరు కేంద్రమంత్రులున్నా పార్టీ రాష్ట్ర సారథిపై నాయకత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మొదలు కావటంతో త్వరగా కొత్త అధ్యక్షుడెవరో తేలిస్తే ఎన్నికలకు సిద్ధంకావచ్చంటోంది ఆ పార్టీ కేడర్. మొత్తానికి 11 నెలల గ్యాప్ తర్వాత మళ్లీ తెలంగాణలో ఎన్నికల హడావుడి మొదలుకాబోతోంది. గల్లీదాకా పార్టీజెండా ఎగిరే ఎన్నికలు కావటంతో మూడు ప్రధానపార్టీలకూ అత్యంత కీలకం కాబోతున్నాయి.

# సమస్యలకు చెక్



(మొదటి పేజీ తరువాయి)

సూచనలు, సలహాలను క్రోడీకరించి చట్టంలో పొందుపర్చామని వెల్లడించారు.ధరణి లోపాల వల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. లక్షలాది ఎకరాల భూరికార్డులను విదేశీ సంస్థల చేతిలో పెట్టిన కేసీఆర్.. పోర్టల్ నిర్వహణ పేరుతో రూ.కోట్ల ఖర్చు చేశారని ఆరోపించారు. పార్ట్-బీలో ఉన్న 13 లక్షల ఎకరాలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించడంతోపాటు ధరణిలో కనిపించకుండా ఉన్న భూములను బయటపెట్టి అర్హులకు, హక్కుదారులకు దక్కేలా చూస్తామని చెప్పారు. గతంలో మాన్యువల్గా ఉన్న పహాణీలో 32 కాలాలు ఉండేవని అవన్నీ గత ప్రభుత్వం తొలగించి ధరణి ముసుగులో ఒకే కాలం పెట్టి గందరగోళ పరిస్థితిని సృష్టించిందన్నారు. ఇదే కాలంలో మార్పులు చేసి సుమారు 14 కాలాలు ఉండేలా ధరణి పేరు మార్చి కొత్త పోర్టల్ను అందుబాటులోకి తేబోతున్నామన్నారు. ప్రతి రైతుకు క్లియర్ టైటిల్తో డాక్యుమెంట్ ఉండబోతోందని వివరించారు.

**దరణిని మారుస్తున్నాం:**

కాంగ్రెస్ వచ్చాక ధరణిని బంగాళా ఖాతంలో వేస్తాం అని చెప్పామని... చెప్పినట్లుగానే దరణిని మారుస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. విదేశీ కంపెనీ కబంధహస్తాల నుంచి కేంద్రంలోని ఎన్ఐసికి అప్పగిస్తున్నామన్నారు. 2024 కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకు వస్తున్నామని, 15 దేశాల్లోని మంచి రెవెన్యూ అంశాలను తీసుకుని డ్రాఫ్ట్ తయారు చేశామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వంలో ధరణి అనే భూతాన్ని తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టారని, విదేశీ కంపెనీలకు కోట్ల భూములను తాకట్టు పెట్టారని, ధరణి పేరుతో ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ వచ్చాక ధరణిని బంగాళా ఖాతంలో వేస్తాం అని చెప్పామని... చెప్పినట్లుగానే దరణిని మారుస్తున్నామని అన్నారు. విదేశీ కంపెనీ కబంధహస్తాల నుంచి కేంద్రంలోని ఎన్ఐసికి అప్పగిస్తున్నామన్నారు. 2024 కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకు వస్తున్నామని, 15 దేశాల్లోని మంచి రెవెన్యూ అంశాలను తీసుకుని డ్రాఫ్ట్ తయారు చేశామని చెప్పారు. ఇప్పటికే డ్రాఫ్ట్ కు తుది మెరుగులు దిద్దామన్నారు. డిసెంబర్ నుంచి కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమలులోకి తెస్తామన్నారు. ధరణీలోని 36 మ్యాడుల్స్ తొలగించి సింగిల్ డిజిట్లో మ్యాడుల్ తెస్తున్నామని, పార్ట్ బి లోని 13 లక్షల ఎకరాల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం పెద్దలు తమ తొత్తులకు ఇచ్చిన ప్రభుత్వ భూములను వెలికి తీస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## హైదరాబాద్

### అకాల వర్షం... రైతన్న కంటకన్నీరు



**చండూరు, నవంబర్ 3 (మనం న్యూస్)** ఆదివారం తెల్లవారుజామున చండూరు మండలంలోని పలు గ్రామాలలో కురిసిన అకాల వర్షం కారణంగా రైతన్నల కష్టం నీటిపాలు అయింది. వరి ధాన్యం కొనుగోలు ఐకెపి సెంటర్లో ఆరబోసిన వరి ధాన్యం కుప్పలు తడిచిపోయాయి. వడ్లు నీటిలో కొట్టుకుపోయాయి. కొన్నిచోట్ల వడ్ల కుప్పలు సైతం నీళ్లలో తేలి ఆడాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన వరి ధాన్యాన్ని తూకం వేసి కొనుగోలు ప్రారంభించాలని రైతన్నలు కోరుతున్నారు.

# వడ్ల కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**ములుగు, నవంబర్ 3(మనంన్యూస్):** రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని పాల్ సబ్ పల్లి రోడ్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 1000 ఎంటి గోదాంను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర, పి ఎస్ సి ఎస్ చైర్మన్ సత్తి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో చాలా మంది రైతులు ఎక్కువ ధాన్యాన్ని పండించడం జరుగుతుందని , పండించిన పంటను దృష్టిలో ఉంచుకొని ములుగు ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలో గోదాం లు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రైస్ మిల్లర్లు, పిఎసిఎస్ కేంద్రాలు సమన్వయంతో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి రైతులకు మేలు చేసే



మంత్రి సీతక్క

విధంగా చూడాలని అన్నారు. ములుగు ప్రాంతంలో ధాన్యం రావడానికి కొంత ఆలస్యం అవుతున్నప్పటికీ అధికారులు పకడ్బందీ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో ములుగు ప్రాంతంలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏకకాలంలో ప్రారంభించడం జరుగుతుందని , త్వరలోనే రైతులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అదేవిధంగా ఎక్కడైతే గోదాం నిర్మాణం అవసరం ఉంటుందో రైతులు జిల్లా కలెక్టర్ కు తెలియజేయాలని పేర్కొన్నారు. ములుగు ప్రాంతంలో ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా రైతులకు ఉపయోగపడే పనులను చేసే దిశగా చూడాలని, చెక్ డ్యాం ల నిర్మాణం వంటి పనులు చేయాలని అన్నారు. వీటి కోసం దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1370 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఐటీడీఏ నుంచి రూ. 50 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, పంచాయతీ రాజ్ విభాగం నుంచి సీసీ రోడ్స్ నిర్మాణం వంటి పనులు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పనులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపెట్టాలని , గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలకు పని దినాలు కల్పించడంతోపాటు, చేసే ప్రతి పని అందరికీ ఉపయోగకరంగా ఉండాలని, పనుల విషయంలో నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కూలీల జీవన ప్రమాణాలను పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, డి సి ఓ సర్దార్ సింగ్, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ రాజు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బాదం ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### కేటీఆర్ ది పాదయాత్రనా? లేక పదవుల యాత్రానా?

- **నిజామాబాద్ ఎంపీ అరవింద్**

**నిజామాబాద్, నవంబర్ 3(మనంన్యూస్):** కేటీఆర్ ది పాదయాత్రనా? లేక పదవుల యాత్రానా? అంటూ నిజామాబాద్ ఎంపీ అరవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రేవంత్ దేవుళ్ళ మీద ఒట్టేసిరైతులను నట్టేటా ముంచాడన్నారు. రూ. 2 లక్షల రుణమాఫీ, 500 బోనస్ హామీ ఏమైంది? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలు కూడా అమలు చేయలేదన్నారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ కు ఓటకి తప్పదని తెలిపారు. కాంగ్రెస్ కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కొనుగోలు కేంద్రాలు కూడా తెరవలేని దౌర్భాగ్య స్థితి కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. కాంగ్రెస్ పాలన గాడి తప్పిందని మండిపడ్డారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వ్యవహార శైలి సరిగా లేదన్నారు. కులగణన పకడ్బందీగా చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలన్నారు. కేటీఆర్ పాదయాత్ర హాస్యాస్పదం.. కేటీఆర్ పాదయాత్ర చేస్తే చీపుర్లు, చెప్పులతో స్వాగతం పలకండన్నారు. కేటీఆర్ ది పాదయాత్రనా? లేక పదవుల యాత్రానా? స్పష్టం చేయాలన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో హామీలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఎంఐఎం పార్టీ దేశానికి పట్టిన క్యాన్సర్ అన్నారు. వక్ఫ్ బోర్డ్ చట్టం దుర్మార్గపు చట్టమన్నారు. పార్లమెంటు చట్టాలను ఉల్లంగిస్తే ఎంఐఎం పై కఠిన చర్యలకు సిద్ధమని తెలిపారు. ఎన్నికల సమయంలో హామీలు అమలు చేస్తానని హిందు దేవుళ్ళ మీద ఒట్టేసిన రేవంత్, ముస్లిం దేవుళ్ళ మీద ఎందుకు వేయలేదు? అని ప్రశ్నించారు.

## హోదా ఉన్న లేకుండా తృప్తిగా పనిచేస్తా

- **మల్కాజ్గిరి ఎంపీ ఈటల**

**హైదరాబాద్, నవంబర్ 3(మనంన్యూస్):** అన్యాయంకి, దుర్మార్గంకి వ్యతిరేకంగా కొట్లాడడమేతన వ్యక్తిత్వమని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కంటోన్మెంట్ బంజారానగర్ లో జరిగిన సీనియర్ సిటిజన్స్, బీజేపీ క్రియాశీల కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ఏ హోదా ఉన్నా, ఏ పదవి ఉన్నా తృప్తిగా పనిచేస్తా అని, తృప్తిలేనిది, గౌరవం లేనిది ఎంత పెద్ద పదవి అయినా వ్యర్థమని నేను భావిస్తా అని ఆయన వ్యాఖ్యానించారు. ఈయన మా బిడ్డ అని ఇంటింటికీ భావించి నాకు ఓటువేసి గెలిపించారని, చెరువులు, మూసీ ప్రక్షాళనకు నేను వ్యతిరేకం కాదన్నారు.మూసీ బాగుపడాలని ఆ నీళ్లు నల్లగొండ రైతులకు ఉపయోగపడాలని కోరుకుంటున్నానని, కానీ ఇల్లు కూలగొట్టి రాత్రికి



రాత్రి బిచ్చగాళ్లుగా చేసే పనిని వ్యతిరేకించానని ఆయన అన్నారు. పేదలపక్షాన కొట్లాడుతున్నానని, పేదవారి గొంతుక అయినందుకు గర్వపడుతున్నానని ఈటల వ్యాఖ్యానించారు. ప్రతిరోజు నేను ప్రజల మధ్యనే ఉంటానని, పిలిస్తే పలికే వ్యక్తిని ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. ఎక్కడ ఆపద ఉన్న మీ కుటుంబ సభ్యునిలాగా అందుబాటులో ఉంటానని ఈటల రాజేందర్ అన్నారు.

# బాబోయ్... పులి

**భయంతో పరుగులు తీసిన రైతు ● రంగంలోకి దిగిన అధికారులు ● పులి జాడ కోసం జల్లెడ**



**నిర్మల్, నవంబర్ 3(మనంన్యూస్)** పులి అనే పేరు వింటేనే రైతులు బాబోయ్ అంటున్నారు. నిర్మల్ జిల్లాలో పులి సంచారం ప్రజలు గుండెల్లో దడ పుట్టిస్తుంది. కుంటాల మండలంలో పులి సంచరిస్తుండటంతో బయలకు రావాలంటే ప్రజలు జంకుతున్నారు. కుంటాల మండలంలో సాయన్న అనే రైతుకు పులి కనిపించింది. దీంతో రైతు భయంతో పరుగులు పెట్టాడు. రైతుల ప్రాణాలతో బయట పడటంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు పులి జాడ కోసం జల్లెడ పెట్టి గాలిస్తున్నారు. మహా రాష్ట్ర సరిహద్దు ప్రాంతం నుంచి సూర్యా పూర్ అటవీ ప్రాంతంలోకి పులి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే పులి పాదముద్రలు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. పులి జాడకోసం కెమెరా ట్రాప్ లను బిగించారు. చెరువు వద్దకు వచ్చి పులి వెళ్లినట్లు కెమెరాలో కనిపించింది. దీంతో అటవీ ప్రాంత శివారు గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పంట పొలాలకు వెళ్లాలంటే రైతులు జంకుతున్నారు. పులి కదలికలను క్షేత్రస్థాయిలో గమనిస్తున్న ఫారెస్ట్ సిబ్బంది. కొద్దిరోజులుగా నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం శివారులలో పులి తిరిగినవిషయం తెలిసిందే. అటు మహారాష్ట్ర బార్డర్ వెళ్లి మళ్లీ కుంటాల మండలంలోని సూర్యపూర్ శివారు లోకి పులి వచ్చినట్లు అధికారులు గుర్తించారు. మూడు రోజులుగా కుంటాల మండల అటవీ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల వరుసగా పశువులపై బెబ్బులి పంజావిసురుతున్న విషయం తెలిసిందే. గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# కుణగణనపై అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటాం



- **టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, నవంబర్ 3(మనంన్యూస్):** బీసీ మేధావులతో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బీసీ కుల గణనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో సలహాలు, సూచనలు ఇవ్వాలని మేధావులను మహేష్ కుమార్ గౌడ్ కోరారు. బిజీ షెడ్యూల్ వల్ల హైదరాబాద్లో రాహుల్ గాంధీ గంటసేపు మాత్రమే భేటీలో పాల్గొంటారని అన్నారు. కుల గణనలో ఎలాంటి అంశాలు ఉండాలో సూచించాలని రిక్వెస్ట్ చేశారు. కుల ఘనన అత్యంత ప్రాధాన్యతగా కాంగ్రెస్ పార్టీ స్వీకరించిందన్నారు. భారత్ జొడో యాత్ర లో కుల ఘనన చేపట్టి ఆయా వర్గాల జనాభా ప్రకారం సంపద పంపిణీ జరగలన్నది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. కులగణన ఎన్నో దశాబ్దాల తర్వాత జరుగుతున్నది, కుల ఘనన జరిగితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఇందులో అనేక ప్రశ్నలు పొందుపరచడం జరుగుతోంది.. ఇంకా ఎలాంటి అంశాలు ఉంటే సమగ్రంగా మరింత లోతుగా ఉంటుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి చరిత్మాక ప్రాధాన్యత గా ఉన్న కుల ఘనన కు అన్ని వర్గాలు సహకరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లు చాలా పట్టుదలతో ఈ కార్యక్రమాలను చేపడుతున్నారాని.. తెలంగాణ కుల ఘనన దేశానికి ఆదర్శంగా ఉండాలన్నారు.

### నేడు లండన్‌కు మంత్రి జూపల్లి



**హైదరాబాద్, నవంబర్ 3(మనంన్యూస్):** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం ఉదయం లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ టూరిజాన్ని ప్రమోట్ చేయడం, పర్యాటకులను ఆకర్షించడం, పర్యాటక రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి జూపల్లి ఇంగ్లాండ్ పర్యటన కొనసాగనుంది. పర్యటనలో భాగంగా లండన్‌లో జరిగే ప్రతిష్టాత్మక వరల్ ట్రావెల్ మార్కెట్లో మంత్రి పాల్గొంటారు. అద్భుతమైన ప్రదేశాలు, చరిత్ర, వారసత్వ సంపదను ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిసే విధంగా ఈ ట్రావెల్ మార్కెట్లో తెలంగాణ పర్యాటక శాఖ స్టాల్ ను ఏర్పాటు చేయనుంది. ఆయా దేశాల పర్యాటక శాఖ మంత్రులు, విదేశీ ప్రతినిధులు, గ్లోబల్ టూరిజం బోర్డులు, హోటళ్ల యజమానులు, ప్రయాణ, ఆతిధ్య రంగ నిపుణలతో మంత్రి జూపల్లి భేటీ కానున్నారు. రాష్ట్రంలో పర్యాటక, ఆతిథ్య రంగంలోపెట్టుబడుల అనుకూలతల గురించి చర్చించనున్నారు. లండన్లోని కాసిల్ గ్రీన్లో నిర్వహించే తెలంగాణ పర్యాటక రోడ్ షోలోనూ మంత్రి జూపల్లి పాల్గొంటారు. లండన్ వేదికగా నవంబర్ 5 నుంచి -7 వరకు మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది. ఈ ట్రావెట్ మార్ట్లో వందకు పైగా విదేశీ ప్రతినిధులు, మన దేశ కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్తో పాటు ఆయా రాష్ట్రాల పర్యాటక శాఖ మంత్రులు, అధికారులు ఈ మార్ట్లో పాల్గొననున్నారు.



## కడియం అతి పెద్ద మోసగాడు

- **మాజీ డిప్యూటీసీఎంతాటికొండ**

**వరంగల్, నవంబర్ 3(మనంన్యూస్):** బీఆర్ఎస్లో గెలిచి కాంగ్రెస్లో చేరిన పదిమంది ఎమ్మెల్యేల్లో అతిపెద్ద మోసగాడు కడియం శ్రీహరినే అని, కడియం శ్రీహరిపొగరుతో మాట్లాడుతున్నాడని మాజీ డిప్యూటీ సీఎం, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యమండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. నమ్మక ద్రోహి, జిత్తులు మారి నక్కగా కడియం శ్రీహరికి పేరుందని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కడియం శ్రీహరికి కేటీఆర్ మీద విమర్శలు చేసేంత స్థాయి లేదని అన్నారు. పది నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజల్లో వ్యతిరేక మొదలైందని తెలిపారు. ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. త్వరలో కేటీఆర్ పాదయాత్ర చేయబోతున్నారని వెల్లడించారు. కేటీఆర్ మీద అసత్య ఆరోపణలు చేస్తున్న కడియం శ్రీహరికి.. సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్మెంటే దొరకడం లేదని ఎద్దేవా చేశారు. పార్టీలు మారడంలో కడియం శ్రీహరి మెరుపు వీరుడు, ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచిన వీరుడు కడియం.. రేపు రేవంత్ రెడ్డి కి కూడా వెన్నుపోటు పొడుస్తాడని అన్నారు. కేసీఆర్కు ఎవరూ చేయని నమ్మకద్రోహం కడియం శ్రీహరి చేశాడని మండిపడ్డారు. మలేషియా, సింగపూర్కు హవాలా ద్వారా డబ్బులు పంపించి తన కూతురు, అల్లుడు ద్వారా ఆస్తులు కొనుగోలు చేశారని ఆరోపించారు. 1992లో రాజకీయాలకు వచ్చినప్పుడు నీ ఆస్తి ఎంత ఇప్పుడు మీ ఆస్తి ఎంత అని అడిగారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పతనం కావడానికి కడియం శ్రీహరి సూత్రధారిగా అవుతాడని తీవ్ర ఆరోపణలు చేశారు. నమ్మకంతో నిన్ను గెలిపించిన ప్రజలకు మోసం చేసినందుకు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు.

## ప్రధాన పోరు ఇద్దరి మధ్యే

- **కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**

**వయానాడ్, నవంబర్ 3(మనంన్యూస్):** కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇవాళ తన సోదరి ప్రియాంకా గాంధీతో కలిసి వయనాడ్ ఉప ఎన్నిక ప్రచారంలో రాహుల్ గాంధీ పాల్గొని మాట్లాడారు.మనం రాజకీయ పోరాటం చేస్తున్నాం అనేది వాస్తవమని రాహుల్ గాంధీ చెప్పారు. దేశంలో జరుగుతున్న ప్రధాన పోరు రెండు భావజాలాల వారి మధ్య ఉందని చెప్పారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలనుకునే వారికి, రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలనుకునే వారికి మధ్య ఈ పోరు జరుగుతోందని అన్నారు. రాజ్యాంగం ప్రజలు ఏ రాష్ట్రం నుంచి వచ్చారో పట్టించుకోదని, అలాగే, మహిళలా, పురుషులా అన్నది, ప్రజలది ఏ భాష అన్న విషయాన్ని, ఏ మతం అన్న అంశాన్ని పట్టించుడకోదని చెప్పారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరినీ గౌరవిస్తుందని చెప్పారు. అధికారికంగా మీకు ఓ కొత్త



పార్లమెంటు సభ్యుడు ఉంటారు. అయితే, దేశంలో ఇద్దరు పార్లమెంటు సభ్యులు ఉండే ఏకైక నియోజకవర్గం వయనాడ్ అవుతుంది. మీ తరఫున పార్లమెంట్లోకి వెళ్లడానికి మీకు రెండు మార్గాలు ఉంటాయి అని అన్నారు. తాను వయనాడ్కు రాజీనామా చేసినప్పటికీ తాను కూడా అక్కడి ప్రజల తరఫున పార్లమెంటులో మాట్లాడతానన్న ఉద్దేశంతో ఈ వ్యాఖ్యలు చేశారు.

# సంపన్న వర్గాలకే పరిమితమైన ఆర్చరీ క్రీడలు

- **ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరి యాదవ రెడ్డి**


**సిద్దిపేట, నవంబర్ 3(మనంన్యూస్):** సంపన్న వర్గాలకే అర్చరి క్రీడలు పరిమితమయ్యాయని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరి యాదవ రెడ్డి అన్నారు. రాష్ట్ర స్థాయి అధ్యక్ష బాధ్యతలు గ్రామీణ ప్రాంత న్యాయవాది, టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ తలకొక్కుల రాజుకు దక్కడం గజ్వేల్ కే గర్వకారణమన్నారు. యాదవ రెడ్డి, గజ్వేల్ పట్టణంలో ఆదివారం టి.రాజుకు నిర్వహించిన అభినందన సభలో వారు ప్రసంగించారు. ప్రధాన క్రీడలలో ఆర్చరీ క్రీడ ఒకటి కాగా, పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఈ క్రీడ గ్రామీణ స్థాయికి విస్తరింప చేయాలని ఆకాంక్షించారు. ప్రాచీన యుగం, రాజుల కాలంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన విలువిద్య అంతరించిపోగా, ఈ క్రీడకు సాంకేతికత జోడించడంతో రాజవంశీకులు, ఉన్నత వర్గాలు, ధనికులు, సంపన్న వర్గాలకు




పరిమితమైందని అన్నారు. అయితే విస్తృత సామాజిక సేవలు, ప్రజా కళలు పోషిస్తూ వస్నె తెస్తున్న సామాన్య వ్యక్తి రాజుకు ఈ ఉన్నత పదవి దక్కడం హర్షనీయమని, తద్వారా ఆయన నేతృత్వంలో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు ఈ క్రీడ విస్తరిస్తుందనే నమ్మకం తమకు ఉన్నట్లు తెలిపారు. కొడితే కుంభస్థలాన్ని కొట్టాలనే పట్టుదలతో ఉన్నత పదవి సాధించగా, గ్రామీణ ప్రాంత ఆర్చరీ క్రీడాకారులకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందరి ద్రాక్షగా ఉన్న న్యాయాన్ని హైకోర్టు అడ్వకేట్ గా తన సలహాలతో బడుగు వర్గాలకు అండగా నిలిచినట్లు కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళిలు ప్రసంగించారు. రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ చైర్మన్ గా నియమితులైన తలకొక్కుల రాజు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తూ గజ్వేల్ లో మొట్టమొదటగా శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అయితే ప్రపంచ స్థాయిలో ఆర్చరీ క్రీడకు అత్యంత ప్రాధాన్యత ఉండగా, ఒలింపిక్ క్రీడల్లో దీపిక కుమారి, లింభారాం వంటి క్రీడాకారులు ప్రతిభ చాటుకు దేశానికి మంచి పేరు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటికే ఐదు దశాబ్దాలకు సరిపడా ఆర్థిక వనరులు సమకూర్చి టీవైఆర్ ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు విస్తృతం చేయగా, రాష్ట్ర ఆర్చరీ అధ్యక్ష పదవి దక్కడం మరింత బాధ్యత పెంచిందని పేర్కొన్నారు.

# మెరుగైన ఆరోగ్యానికి సహజయోగ ధ్యానం

**కరీంనగర్ టౌన్, నవంబర్ 3 (మనం న్యూస్):** నగరంలోని జ్యోతినగర్ లో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో సహజ యోగ ధ్యానమును పరమపూజ్య ఈ సహజ యోగాను అన్ని గ్రామాల్లో మండల కేంద్రాలలో అవగాహన క ల్పించేందుకు ఆదివారం చైతన్య రథాన్ని తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరీ కష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మాతాజీ నిర్మలాదేవి 1970 లో ఆవిష్కరించారని, ఇది ప్రతి మనిషిలో ఉన్న కుండలినీ శక్తిని భగవంతుని శక్తితో అనుసంధానం



తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరీ కష్ణ

చేసే పరిపూర్ణమైన ధ్యాన ప్రక్రియ అని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా అతి సులువుగా ఆత్మ సాక్షాత్కారమును పొందవచ్చున్నారు.ఈ ఆత్మ సాక్షాత్కారం కోసం పూర్వం ఎంతోమంది సాధువులు, మునులు చాలా కష్టపడి తపస్సు చేసి సాధించగలిగిన శక్తిని పరమ పూజ్య శ్రీ మాతాజీ నిర్మలాదేవి ఇప్పుడు అతి సులువుగా మనందరికీ కలుగజేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే సుమారు 120 దేశాల్లో లక్షలాదిమంది సహజ యోగము వలన ప్రయోజనం పొందుతున్నారని తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరీ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి సాహసయోగ కమిటీ సభ్యులు సుప్రజ, వినోద్, వినయ్ మరియు మల్లారెడ్డి పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**శంకరపట్నం, నవంబర్ 3(మనం న్యూస్)** శంకరపట్నం మండలం మొలంగూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1986-87 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అందరు కలిసి ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనమును నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందాలను పంచుకున్నారు.



# జువ్వాడి సూర్యరావుకు ప్రముఖుల నివాళులు

**ధర్మపురి, నవంబర్ 4 (మనం న్యూస్)** జువ్వాడి సూర్యారావు భౌతిక కాయానికి ఆదివారం రోజున పూలమాలలు వేసి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. గతంలో ధర్మపురి మండలంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొంది ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో టిఆర్ఎస్ పార్టీలో చేరి కీలక పాత్ర పోషించారు. ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు అడ్లూరిలక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ,మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నర్సింగరావు, ధర్మపురి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, అధిక సంఖ్యలో ధర్మపురి మండల ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలి

- కలెక్టర్ సందీప్ కుమార్

**ఎల్లారెడ్డిపేట, నవంబర్ 03 (మనం న్యూస్)** జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం పదిర, ముస్తాబాద్ మండలం చికోడు చిప్పలపల్లి, గూడెం, నామాపూర్, గంభీరావుపేట మండలం గోరింటాల, జగదాంబ తండా, రాజేశ్వర్ నగర్, దమ్మన్నపేట, గజసింగవరంలోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం వచ్చిన ధాన్యం సేకరణను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతు జిల్లాలో రైతులు పండించిన ధాన్యం సేకరణకు ఇప్పటికే 222 కొనుగులు కేంద్రాలు ప్రారంబించామని వెల్లడించారు. ధాన్యం రాకను గమనిస్తూ మరిన్ని కేంద్రాలు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు



చేస్తున్నామని వివరించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం సరిగా ఉన్న ధాన్యం సేకరణ మొదలు పెట్టాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2300 ఉందని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, ఆయా మండలాల తహసీల్దార్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం

**బోయిన్ పల్లి, నవంబర్ 3 (మనం న్యూస్)** బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మర్ల పేట గ్రామ మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి ని ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం పరామర్శించారు.బోయిన్ పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్లపేట మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి గత కొద్దిరోజుల క్రితం టూ వీలర్ పై కింద పడడం తో కంటే బొక్క విరిగింది రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకోమని వైద్యులు తెలపడంతో వైద్యం చేయించుకుంటూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సత్యం కాంగ్రెస్ నాయకులతో కలసి మర్లపేట గ్రామానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమం లో నాయకులు కూస రవీందర్, జంగం అంజయ్య, వినోద్ రెడ్డి,వేణు గౌడ్,తదితరులు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



**మంచిర్యాల, నవంబర్03 (మనం న్యూస్)** మంచిర్యాల ఎమ్మెల్యే ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసం లో ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.మంచిర్యాల నియోజకవర్గం హాజీపూర్ మండలానికి చెందిన 22 మంది లబ్దిదారులకు 22 లక్షల 2 వేల ,552 రూపాయల కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, హాజీపూర్ మండల నాయకులు, మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చిలకజోస్యం మానుకోవాలి

- వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వస్తాం
- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల, ,నవంబర్ 3 (మనం న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పదవీ వియోగం ఉందని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చిలక జోష్యం చెప్పడం మానుకోవాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హితవుపలికారు. ఆదివారం ఐ.బీ.చౌరస్తా స్థలంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహేశ్వర్ రెడ్డి బీజేపీలో చేరిన తర్వాత జ్యోతిష్యం నేర్చుకున్నాడు కావచ్చని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో అధికారంలోకి వచ్చామని మళ్లీ జరిగే ఎన్నికల్లో కూడా రేవంత్ నాయకత్వంలోనే వంద సీట్లతో అధికారంలోకి



వస్తామని అన్నారు . బీజేపీ అధికారంలోకి రావడం అనేది అసంభవమని ,బీఆరెస్ దుకాణం మూత పడిందని, కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలు కుటుంబ సమస్యలులాంటివన్నారు. మంచిర్యాల లో 3 వందల కోట్ల వ్యయంతో 650 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పనులు ఈనెలాఖరులో ఆరంభం అవుతాయని అన్నారు . ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం నిర్ధేశిత గడువులో పూర్తి చేసి తీరుతానని స్పష్టం చేశారు. ఒకవేళ సకాలంలో నిర్మాణం జరిగితే ప్రతిపక్షాల నేతలు రాజకీయ సన్యాసం తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఆసుపత్రి నిర్మాణంపై పెదవి విరుస్తున్న విపక్షాలకు అభివృద్ధి తో బుద్ధి చెబుతానని అన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేక బీజేపీ, బీఆరెస్ రెండు పార్టీలు ఏకమయ్యాయని విమర్శించారు. రెండు పార్టీలు ఒక్కటవ్వలేదని కాణిపాకం గణపతి ఆలయంలో ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. 255 కోట్లతో కరకట్ట నిర్మాణం పనులు కూడా మొదలవుతాయని తెలిపారు.మంచిర్యాల నియోజకవర్గ ములో పంచాయతీ రాజ్ శాఖ , ఆర్ అండ్ బీ ద్వారా రహదారుల నిర్మాణంకు 70 కోట్లు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. రైతు భరోసా పై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కొన్ని సవరణలు చేయడం వల్ల జాప్యం జరిగిందని వివరణ ఇచ్చారు. ఈసమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ , ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తబిత ఆశ్రమంను పరిశీలించిన ఆర్జీ 1 జిఎం



**గోదావరిఖని,నవంబర్ 3(మనం న్యూస్):** ఆర్జీ 1 జిఎం లలిత్ కుమార్ కుటుంబ సమేతంగా రామగుండం తబితా ఆశ్రమాన్ని ఆదివారం సందర్శించి పిల్లలతో కాసేపు గడిపారు. పిల్లలందరికీ స్వీట్స్, చక్లెట్స్, కేక్స్, కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పిల్లలు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆశ్రమంలోని పిల్లలకు నిరంతరం మా వంతుగా పూర్తి సహయ సహకారలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో జిఎం సతీమణి అనిత లలిత్ కుమార్, మద్దెల దినేష్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం తగదు



- కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 3(మనం న్యూస్) .** దాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా, కరీంనగర్ పార్లమెంట్ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం బిజెపి శ్రేణులుఅన్ని మండల రెవెన్యూ కార్యాలయాలలో వినతి పత్రాలు అందజేస్తారని చెప్పారు.రాష్ట్రంలో వరి కోతలు ప్రారంభమై నెల రోజులు కావొస్తున్నా నేటికీ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడం బాధాకరమన్నారు. కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు, ఆచరణకు పొంతనే లేకుండా పోయిందని ఆరోపించారు.ం ాష్ట్రవ్యాప్తంగా 7,572 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం అందులో ఇప్పటికే 4598 కేంద్రాలను తెరిచినట్లు పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు.కానీ రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్క కొనుగోలు కేంద్రంలోనూ ఇంతవరకు వడ్ల కొనుగోలు ప్రారంభమే కాలేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు వడ్ల కుప్పలు పోసి రోజుల తరబడి ఎదురు చూస్తున్నారని,వడ్ల కుప్పలతో కొనుగోలు కేంద్రాలన్నీ నిండిపోవడంతో... స్థలం లేక వడ్లను తీసుకొచ్చిన రైతులు రోడ్లపై రాశులుగా పోస్తున్నారని,దీనివల్ల అటు రైతులకు, ఇటు వాహనదారులకు కూడా ఇక్కట్లు తప్పడం లేదన్నారు. గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలవల్ల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వడ్లు తడిసిపోయాయని, చాలా చోట్ల కోతకు వచ్చిన పంట వర్షాలవల్ల నీళ్లపాలైందనిఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని చొప్పదండి, సిరిసిల్ల, మానకొండూరు, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో వేలాది ఎకరాల్లో వడ్లు తడిసిపోయాయన్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన వడ్లు సైతం తడిసిపోవడంతో ఎక్కడ చూసినా ఎండబెట్టిన వడ్ల కుప్పల దృశ్యాలే దర్శనమిస్తున్నాయని చెప్పారు.

రైతులు ఆరుగాలం పండించిన పంటను కాపాడుకోవడం ఒక ఎత్తయితే, చేతికొచ్చిన పంటను అమ్ముకోవడం కూడా వారికి తలకు మించిన భారంగా మారిందన్నారు. నెల రోజులవుతున్నా వడ్లను కొనుగోలు చేయకపోవడం వెనుక కుట్ర దాగి ఉన్నట్లు తెలుస్తోందని ఆయన విమర్శించారు. కొనుగోలు కేంద్రాల తీరుతో రైతులు విసిగిపోయి వడ్లను తక్కువ ధరలకు మిల్లర్లకు అమ్ముకునేలా చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వడ్ల కొనుగోళ్లను ప్రారంభించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తమ ఎన్నికల మేనిఫెస్టోలో అన్ని రకాల వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి,ప్రస్తుతం సన్న వడ్లకు మాత్రమే బోనస్ చెల్లిస్తామని మెలిక పెట్టడం సమంజసం కాదన్నారు.అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించి ఎన్నికల హామీని నెలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.సన్న వడ్లకు బోనస్ అందించే విషయంలోనూ పరిమితి విధించినట్లు తెలిసిందన్నారు. ఎకరాకు 30 క్వింటాళ్ల మేరకు సన్న వడ్లు పండినప్పటికీ....అందులో కొంత మేరకు మాత్రమే కొనుగోలు చేయాలని, అట్లాగే సన్న వడ్లను నిర్దారించేందుకు అనేక కొలతలను ప్రామాణికంగా చేయాలని అధికారులకు మౌఖిక ఆదేశాలు పంపినట్లు తనకు సమాచారం ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన సీఎంకి కృతజ్ఞతలు

- జాతీయ బీసీ సంక్షేమ శాఖ అధ్యక్షులు మేకల పరుశురాములు

**వేములవాడ రూరల్, నవంబర్ 3 (మనం న్యూస్)** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అడిగిన దానికంటే గురుకులాల్లో మెస్, కాస్మోటిక్ చార్జీలు ఎక్కువ పెంచినందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మేకల పరశురాములు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం గురుకుల సంక్షేమ వసతి గృహాలలోని 7,65,705 మందివిద్యార్థులకు ప్రయో జనం చేకూరు తుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభు త్వం చేపట్టిన బీసీ కులగనన విజయవంతంగా పూర్తి చేసుకొని, బీసీల కు స్థానిక సంస్థల ఎన్నికలలో50% రిజర్వేషన్ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



# నిరుద్యోగ యువతకు ప్రత్యేక యాప్

- ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 3 (మనం న్యూస్)** రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రైవేటు విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం కరీంనగర్ పట్టణ కేంద్రంలోని గిద్దె గిద్దె పేరుమండ్ల స్వామి ఆలయ మైదానంలో వాకర్స్ తో , జిల్లా గ్రంథాలయ లో పట్టభద్రులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. రానున్న పట్ట భద్రులు ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. రానున్న రోజుల్లో నూతన విద్యావి దానం పాలసీ రానున్నదని దానికనుంగా కొన్ని మార్పులనుచేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిసమస్య లను పరిష్కరిస్తామ న్నారు.( పయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల స్కాలర్షిప్, రీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.రాష్ట్ర జాతీయ స్థాయి పోటీ పరీక్షలకుసమా యత్తమవుతున్న నిరుద్యోగులకు



ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో గత ఆరు నెలల కాలంగా ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నా యని అన్నారు..తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఎలాంటి హడావిడి లేకుండా ఉద్యోగాలు చకచకా భర్తీ అవుతున్నాయని, దీని కోసం నిరుద్యోగులను సన్నద్ధం చేయాడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉచి తంగా కోచింగ్ అందిస్తున్నామని, నిరుద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్ని కల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు.. ప్రైవేటు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్ని ఆసుపత్రులలో నగదు రహిత వైద్య సేవలు అందించే విధంగా శాయశక్తుల కృషి చేస్తానని రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులను దరి చేర్చబడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల నికోరారు.ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ యొక్క ఓటు నమోదును చేసుకోవాలని పిలుపునిచ్చారు. మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని పిలుపునిచ్చా.



# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

- ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలిద్దాం
- జెండర్ కమిటీ సభ్యులు

**చేవెళ్ల,నవంబర్ 03(మనం న్యూస్):** పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ఎంవీ ఫౌండేషన్ నాగమణి, ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్ పేర్కొన్నారు. పొద్దుటూరు గ్రామంలో పర్యావరణం పరిశుభ్రత పేరుతో జెండర్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంవి ఫౌండేషన్ నాగమణి, ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, జెండర్ కమిటీ సభ్యులు నాని భాను ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణం పరిశుభ్రత అనేది మన అందరి బాధ్యత అన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. మన తాత ముత్తాతల నుండి వచ్చే ఆనవాయితీ సంచి వెంట తీసుకుపోయే వారు కాబట్టి అప్పటి వారు ఆరోగ్యంగానూ కాలుష్యరైతంగాను ఉండే వారని కాబట్టి ఆ రోజులను మళ్లీ మనమంతా నిర్మించుకోవాలంటే ప్లాస్టిక్ ను పారదోసి ప్రతి ఒక్కరి దగ్గర ఫోను ఎట్లాగైతే ఉంటుందో అదేవిధంగా గోనె సంచి వంటి దాన్ని ఉపయోగించుకొని ప్లాస్టిక్కు నివారిద్దామని, మన ప్రాణాలను కాపాడుకుందామని కాలుష్యరైత సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జడ్పిహెచ్ఎస్ చైర్మన్ ఏనుగు లక్ష్మి, బిల్ కలెక్టర్ మల్లేశం, జెండర్ కమిటీ సభ్యులు లేగల భాగ్యమా, చాకలి శిరీష, మానస,నందిని, రేఖ,చందన,కార్తీక్, సతీష్, జశ్వంత్,పవన్ సిద్ధు, రోహిత్, సంజన, రాధా,మధుప్రియ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రం

- పిఆర్సి ఊసే ఎత్తని ప్రభుత్వం
- మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు

**సిద్దిపేట, నవంబర్ 03, మనం న్యూస్ ప్రతినిధి:** అన్ని ఉద్యోగాలకు విరమణ ఉన్నా ఉపాధ్యాయ వృత్తికి విరమణ ఉండదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విపంచి కళా నిలయంలో ఉపాధ్యాయుడు, టిపిటిఎఫ్ నాయకులు పొన్నమల రాములు పదవీ విరమణ కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉద్యోగానికి విరమణ అయినప్పటికీ సామాజిక బాధ్యతకు రిటైర్మెంట్ ఉండదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్మెంట్ అయిన చివరి రోజు లేదా వారం రోజుల్లో ప్రభుత్వం వారికి రావాల్సిన రిటైర్మెంట్ డబ్బులు, బెనిఫిట్స్ అందించాలి. కానీ కొత్త ప్రభుత్వం రిటైర్మెంట్ డబ్బు లు మూడు సంవత్సరాల తర్వాతే అందుతాయని చెప్పడం ప్రభుత్వ ఉద్యోగుల దురదృష్టకరమన్నారు. మూడు సంవత్సరాల తర్వాత రిటైర్మెంట్ డబ్బులు ఇచ్చే ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్సే అన్నారు. ఈ డిసెంబర్ కు ఉద్యోగులకు ఆరు డిఏలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంటది, కానీ ఒక్క డిఏ మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంది అన్నారు. ఓల్ పెన్షన్ విధానాన్ని ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు విధి విధానాలు ప్రకటించలేదన్నారు. ఇప్పటి వరకు 7 వేలమంది ప్రభుత్వ ఉద్యోగులు 9 కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రిటైర్ అవుతే ఒక్కరికి కూడా రిటైర్మెంట్ డబ్బులు అందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, టిపీటీఎఫ్ నాయకులు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మా పాపను బతికించండి



## కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చిన్నారి

## చికిత్సకు రూ.35 లక్షలు

## దాతల కోసం తల్లిదండ్రుల ఎదురుచూపులు

**కోహెడ,నవంబర్ 3,(మనం న్యూస్):** నిరుపేద కుటుంబానికి కొండంత కష్టమొచ్చింది. రోజు కూలీతో ఉన్నదాంట్లో సంతృప్తిగా బ్రతుకుతున్న ఆ కుటుంబాన్ని చిన్నారి ఆనారోగ్యం ఒక కుదుపు కుదిపింది. పని చేసుకుంటే కానీ పూట గడవని ఆ చిన్నారిని బ్రతికించుకోవడం భారంగా మారింది. ఏమి చేద్దామన్నా డబ్బు కావాల్సిందే. డబ్బు ఉంటేనే ఆ పాప ప్రాణం బ్రతికి బయటపడుతుంది. అత్యంత బీద స్థితిలో చిన్నారికి అరుదైన ఆపరేషన్ చేపించేందుకు ఆ తల్లిదండ్రులు పడుతున్న వేధన పై ''మనం'' ప్రత్యేక కథనం.... నిరుపేద కుటుంబానికి అంతా చింతలే.. ఆభం శుభం తెలియని ఆ చిన్నారి తల్లిదండ్రులకి అన్ని కష్టాలే..రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఆ చిన్న కుటుంబానిది. ఆ బిడ్డను బ్రతికించుకోవడం కోసం ఆ తల్లిదండ్రులు చేయని అప్పులేదు..పైసలు పెట్టంది ప్రాణాలు దక్కవు కానీ లెవ్వు. ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో ఆ కుటంబ జీవితం. గుమాస్తా పనికి వెళ్తే తప్ప పూట గడవని స్థితి ఆ దంపతులది. భర్తకు వచ్చే ఐదు వందల రూపాయల పనినే వారికి జీవనాధారం. ఉన్నంతలోనే సంతోషంగా సాగే జీవితం. ఇంతలోనే వారికి పెద్ద కష్టమొచ్చింది. వాళ్ల నాలుగేండ్ల కుమార్తె ఆనారోగ్యం పాలైంది. వాళ్ల నాలుగేండ్ల పాపకు కాలేయం మార్చాలని చెప్పిన వైద్యుల మాట వారిని కుంగదీసింది. ఆ తల్లిదండ్రులు ఎక్కని మెట్టు లేదు..తొక్కని గడప లేదు. కానీ వారి ప్రయత్నం ఫలించలేదు. అతుకుల బొతుకుల జీవితంలో పాపనెలా కాపాడుకోవాలో తెలియని దైన్యం వాళ్లది. ఈ కన్నీటి గాథ కోహెడ మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన పున్నం రాజశేఖర్-శిరీష దంపతులది. శ్రీరాములపల్లికి చెందిన పున్నం రాజశేఖర్ - శిరీష దంపతులకు నాలుగు సంవత్సరాల కుమార్తె రియాన్షిక (4) ఉన్నది. పున్నం రాజశేఖర్ సికింద్రాబాద్‌లోని మొండా మార్కెట్‌లో గుమాస్తాగా పని చేస్తాడు. ఆ గుమాస్తా పని చేసిన పైసలతోనే ఆ కుటుంబం ఆధారపడి ఉంది. ఉన్న దాంట్లో సర్దుకుపోయే వారికి..పాప అనారోగ్యం కష్టాల్లోకి నెట్టింది. రియాన్షిక శ్వాస తీసుకోవడం కష్టంగా ఉండటంతో ఆసుపత్రుల చుట్టూ తిరిగారు. కరీంనగర్ జిల్లాలోని పలు ఆసుపత్రుల్లో వైద్యం చేపించగా ఆమెకు వచ్చిన రోగాన్ని వైద్యులు కనిపెట్టలేకపోయారు. రక్తకణాలు తగ్గాయని చికిత్స చేసారే తప్ప కాలేయంకు సంబంధించిన వ్యాధి ఉందని వైద్యులు చెప్పలేకపోయారు. ఇటీవల మళ్లీ జ్వరం రావడంతో కరీంనగర్‌లోని ఓ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యి ట్రీట్‌మెంట్ తీసుకున్నారు. కానీ పాపకు సరియైన చికిత్స అందలేదు. వెంటనే తల్లిదండ్రులు ఆలోచించి హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రి లో అడ్మిట్ చేశారు. ఒక్క రోజుకే రూ.1.50 లక్షలు అవ్వడంతో పాటు వైద్యులు చికిత్స మాతో కాదంటూ చేతులెత్తేసారు. దీంతో చేసేది ఏమీ లేక హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో పాపను అడ్మిట్ చేసారు. వైద్యులు కాలేయ సంబంధిత వ్యాధి ఉందని రెయిన్‌బో ఆసుపత్రి వైద్యులు గుర్తించారు.

**ఆపరేషన్‌కు రూ.35 లక్షలు...**

కాలేయ సంబంధిత వ్యాధి రావడంతో కాలేయ మార్పిడి చేయాలని వైద్యులు సూచించారు. ఆపరేషన్‌కు సుమారు రూ.35 లక్షల ఖర్చు అవుతుందని తెలిపారు. రెక్కాడితే కానీ డొక్కాడని ఆ తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఆ దంపతులిద్దరు ఇప్పుడు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తమ బిడ్డ ప్రాణాలు కాపాడాలని కన్నీటితో వేడుకుంటున్నారు.

**దాతల కోసం.......**

ఇప్పటికే బంగారాన్ని తాకట్టు పెట్టి, అప్పు చేసి ఆసుపత్రుల చుట్టు తిరిగారు. దీంతో ''మన శ్రీరాములపల్లి'' అనే వాట్సాప్ గ్రూప్ ద్వారా మిత్రులు విరాళాలు సేకరిస్తున్నారు. ఇప్పటి వరకు విరాళాలు రూ.1 లక్షా 20 వేల వరకు జమ అయ్యాయి. చిన్నారిని కాపాడేందుకు ముందుకు వచ్చి సహాయం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## వనదుర్గామ్మ సేవలో... ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ



**పాపన్నపేట, నవంబర్ 3, మనం న్యూస్:** తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గ భవాని మాత అమ్మవారిని మెదక్, నిజామాబాద్ ,ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ శాసనమండలి పి ఆర్ టి యు బలపరిచిన అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి నుండే తన ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి ఎన్నికలలో విజయం సిద్ధించాలని తద్వారా ఉపాధ్యాయులకు సేవ చేసే భాగ్యం కల్పించాలని అమ్మవారిని వేడుకున్నట్టు ఆయన తెలియజేశారు. ఆయన వెంట పిఆర్ టి యు మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకరి కష్ణ, సామ్యా నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి పాపన్నపేట, చిన్న శంకరం పేట, మెదక్ ,హవేలి ఘనపూర్, మెదక్ అర్బన్, మండలాల అధ్యక్షులు రాజు, హరిబాబు, చంద్రశేఖర్, నరేందర్ రెడ్డి ,వీరేశం లు ఉన్నారు.

## దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు



**శంకరంపేట, నవంబర్ 3(మనం న్యూస్):** శంకరంపేట మండల కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన కానిస్టేబుల్ సీమన్ ఇంట్లో గత సోమవారం దొంగలు పడి బంగారం వెండి నగదును దోచుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేసిన అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి, పెద్ద శంకరంపేట పోలీసులు వారం రోజుల్లోనే నిందితులను పట్టుకున్నారు. సైంటిఫిక్ ఆధారాల ఆధారంగా దొంగలను గుర్తించి దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఏ వన్ నిందితుడిగా కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలానికి చెందిన తడుకోల్ వాసి వల్లెపు కాశీరాం, ఏ టు నిందితుడిగా వడ్డే శ్రీకాంత్ గాంధారి మండల్ గండివేట్, ఏ 3 నిందితురాలిగా ఏ వన్ నిందితుడి భార్య వల్లెపు నిర్మల గా గుర్తించి కేసు నమోదు చేశారు. నింధితులను పట్టుకుని కోర్టు ముందు హాజరు పరిచామని సిఐ రేణుక రెడ్డి వెల్లడించారు. కేసు విచారణ త్వరగా చేపట్టి కేసును ఛేదించిన పోలీసుల పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేశారు.

# వడ్లు వద్దు.... ఓట్లు ముద్దా



- రైతుల ఉసురు పోసుకుంటున్న సీఎం
- పెండింగ్ కెనాల్ పనులు త్వరగా పూర్తి చేయాలి
- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట/నంగునూరు, నవంబర్ 3 (మనం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఓట్లు కావాలి తప్ప వారు పండించిన వడ్లు పట్టవని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఆదివారం నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కొనుగోలు చేయకపోవడంతో రైతులు ముప్పు తిప్పలు పడుతున్నారన్నారు. పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి రైతులు తెచ్చి 15 నుండి 20 రోజుల వరకు ఇంటికి వెళ్లకుండా కల్లాల దగ్గరే రైతులు కావాలి కాస్తున్నారన్నారు. కేసీఆర్ హయాంలో వడ్లు కల్లాలకు రాకముందే సంచులు పంపించి ట్రాన్స్‌ఫోర్ట్ ఏర్పాటు చేసి రైతుల వడ్లు కొనుగోలు చేసేవారన్నారు. కానీ రేవంత్ సర్కార్ నెల రోజులైనా వడ్లు కొనుగోలు చేయడం లేదన్నారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి రైతుల మద్దతు కోరి ఇప్పుడు వడ్లకు కనీస మద్దతు ఇవ్వడం లేదన్నారు. జగిత్యాల, మహబూబాబాద్, సూర్యాపేట, రాజన్న సిరిసిల్లలో రైతులంతా రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారన్నారు. ఊరూరా తిరిగి ఓట్లడిగిన రేవంత్ రెడ్డి ఇప్పుడు రైతుల దగ్గరికి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. రైతుబంధును బిఆర్‌ఎస్ హయాంలో రెండుసార్లు ఇస్తే మూడు సార్లు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఒక్కసారి కూడా రైతుబంధు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో మక్కలు కొనే దిక్కే లేదన్నారు. పత్తికి మద్దతు ధర ఇవ్వకపోవడంతో కేవలం రూ. 5 వేలకే రైతులు అమ్ముకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఇంకా 22 లక్షల మందికి రుణమాఫీ కాలేదని, వంద కారణాలు చూపించి చాలా మందికి రుణమాఫీ చేయలేదన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలకు సీఎం, మంత్రులు, కలెక్టర్లు ఎవరూ రారన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో సోయాబీన్ కొనుగోలు చేసిన ప్రభుత్వం రెండు నెలలైనా డబ్బు ఇవ్వలేదన్నారు. సిద్ధిపేట జిల్లాలో 3.60 లక్షల ఎకరాల్లో వానాకాలం వరి సాగైందన్నారు. తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండుతాయని, ఇప్పటి వరకు అధికారులు వేయి మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయలేదన్నారు. సీఎం, మంత్రులు హైదరాబాద్ విడిచి కొనుగోలు కేంద్రాలు పరిశీలించాలని అన్నారు. అనంతరం ఘనపూర్ గ్రామం వద్ద నిర్మిస్తున్న పంప్ హౌజ్ పనులను పరిశీలించి ఎట్టి పరిస్థితుల్లో వచ్చే యాసంగికి నీళ్లందాలని కోరారు. ఈ పంప్ హౌజ్ పూర్తయితే ఈ కెనాల్ ద్వారా ఘనపూర్ లో నాలుగు, అక్కెనపల్లిలో నాలుగు, గట్లమల్యాలలో ఐదు చెరువులు, 15 చెరువుల్లో నీళ్లు నిండుతాయన్నారు. వచ్చే యాసంగికి నీళ్లందించాలని ఇరిగేషన్ ఈఈతో కోరారు. పంప్ హౌజ్ కెనాల్ పూర్తయితే వేయి ఎకరాలకు సాగునీరు అంది రైతులకు మేలు జరుగుతుందన్నారు. అనంతరం సిద్ధన్నపేట గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు కొంకటి లింగం తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు తిరుమల్ రెడ్డి నానమ్మ ఇటీవల మృతి చెందగా హరీష్ రావు పరామర్శించారు.

## యాదవుల సాంస్కృతిక సమ్మేళనం సదర్

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**తొగుట, నవంబర్ 03, మనం న్యూస్:** యాదవుల సాంస్కృతిక సమ్మేళనం సదర్ ఉత్సవమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. తొగుట మండలంలోని కాన్గల్ లో శనివారం రాత్రి జరిగిన సదర్ ఉత్సవంలో దుబ్బాక ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ దీపావళి పండుగ తర్వాత సదర్ ఉత్సవాన్ని గతంలో జంట నగరాల్లో ఘనంగా జరుపుకునే వారని, నేడు గ్రామాల్లో జరుపుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. దుబ్బాక నియోజకవర్గంలో సదర్ జరుపుకుంటున్న రెండో గ్రామంగా కాన్గల్ నిలిచిందని, సదర్ ఏర్పాటు చేసిన యాదవ సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నిర్వాహకులతో పాటు మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ ఎంపీపీ బసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, నాయకులు ముడికే కనకయ్య, స్వామి, గణేష్, బాలరాజు,లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృతి మా దైవం - వృత్తి జీవనదారం



- కార్పొరేట్ చెప్పుల షాప్ లు రావడం వల్ల - వీధిన పడుతున్న చర్మకారుల బ్రతుకులు
- ప్రభుత్వాలు సహకరిస్తే - మా జీవితాలను మెరుగుపర్చుకుంటాం

**గద్వాల ప్రతినిధి, నవంబర్ 3 (మనం న్యూస్):** గద్వాల జిల్లా కేంద్రంలో గంజిపేటకు చెందిన చిన్న గోపాల్ తండ్రి సోములు అలాగే మా వృత్తి పరంగా చెప్పులు తయారు చేస్తూ 30సం.కొనసాగుతూనే ఉంది.మా వృతి ముత్తాతల నుండి మా నాన్న నుండి నా వరకు ఈ వృతి చేస్తూనే ఉన్నాను. ఎందుకంటే వృత్తి ని నమ్ముకోవాలి. వృతిని నమ్ముకొని పని చేస్తే కాస్త డబ్బులు వస్తాయి అన్నారు. సమాజంలో వృత్తి అనేది చాలా గొప్పది, కళాత్మకమైనది. ప్రతిరోజు నా దగ్గరకు వచ్చిన కస్టమర్లతో మమేకం అవుతూ ఆనందంతో సంతోషంతో ఉంది అన్నారు.ఇందులో భాగంగా ప్రతి ఒకరు సమాజంలో వృత్తిని చిన్నచూపు చూడవద్దు, ప్రతి ఒక్కరు వృత్తి అనేది జీవనాధారాన్ని చూపిస్తుంది అన్నారు.వృత్తి పని చేసే వారికి ప్రభుత్వం సహాయం చేసి అన్ని రకాల ఆదుకోవాలి అన్నారు.మా వృత్తి కి చేసే సమాగ్రి ప్రభుత్వం ఉచితంగా ఇస్తేబాగుండేది అన్నారు. కుల వృత్తులకు బ్యాంక్ ద్వారా లోన్లు ఇస్తే బాగుండేది అన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి


- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, నవంబర్ 3, మనం న్యూస్ ప్రతినిధి : ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాఖకు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి సమయపాలన పాటించాలని, అన్ని సబ్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , జిల్లా ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. రోజుకి రెండు పీహెచ్సీ ల వైద్య అధికారులతో, ఏఎన్ఎం, ఆశ లతో ఓ పి, గర్భిణీ నమోదు తదితర అంశాలలో మెరుగైన సేవలు అందేలా సమీక్షించాలని అన్నారు.అలాగే పిహెచ్సి వైద్య అధికారులు సబ్ సెంటర్ సిబ్బంది తో రివ్యూ చేసుకోవాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లోనే సాధారణ ప్రసవాలు జరగాలని ప్రయివేట్ ఆసుపత్రి లో అధిక సంఖ్య లో సి సెక్షన్ లు జరుగుతున్నాయని దీని మీద వైద్య శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రైవేట్ గైనకాలజిస్ట్ డాక్టర్స్ , సిబ్బందికి ప్రసూతి సేవలపై ఓరియంటేషన్ ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పీహెచ్సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన మల్లన్న క్షేత్రం

### భక్తులకు తప్పని తిప్పలు

**కొమురవెల్లి, నవంబర్ 03, మనం న్యూస్:** శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆదివారం సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు పదివేల తరలివచ్చారు. భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకోవడంతోపాటు తమ తమ మొక్కులు తీర్చుకున్నారు. మరి కొంత మంది గంగరేను చెట్టు కింద ముఖ మండపంలో పట్నాలు వేసి ఒగ్గు పూజారులచే మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. ఇదే క్రమంలో ఆలయంలో పనిచేసే కొంతమంది సిబ్బంది చేతివాటం చూపుతున్నారు. వెనుక మెట్ల నుండి దర్శనం నిషేధించినప్పటికీ కూడా భారీగా వెనుక మెట్ల నుండి భక్తులను దర్శనానికి పంపిస్తున్నారు ఇదే చనువుగా భక్తుల నుండి కొంత మంది సిబ్బంది నగదు రూపంలో వసూలు చేస్తున్నారు. గతంలో కూడా వెనుక మెట్ల నుండి భక్తులను దర్శనానికి పంపివ్వవద్దని పాలకమండలి సభ్యులు నిర్ణయించినప్పటికీ కూడా అదే తరుణంలో ఎగ్జిట్ గేట్ నుండి భక్తులను దర్శనానికి పంపిస్తున్నారు. మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు ఎంతో మంది భక్తులు సుదూర ప్రాంతాల నుండి వస్తూ ఉంటారు వచ్చి గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండి శ్రీ స్వామివారి దర్శనం కోసం పవిత్ర ఉపవాసాలతో ఉండి స్వామి వారిని దర్శనం చేసుకుంటున్నారు. వారి మొక్కులు చెల్లించుకున్నాకే బోనాలు చెల్లించుకుని ఉపవాసాలు విడుస్తారు. అలాంటి భక్తులకు మల్లన్న దర్శనం కావాలంటే గంటల తరబడి వేచి ఉండి దర్శనం చేసుకోవాల్సి వస్తుంది. వి.విఐపీ, వీఐపీ కౌంటర్లు తెరిచి ఉన్నప్పటికీ కూడా భక్తులను పక్కదారి పట్టిస్తూ స్వామివారి ఆదాయానికి గండి కొడుతూ వెనుక మెట్ల నుండి చేతివాటం చూసుకొని దర్శనం కల్పిస్తున్నారు. కొంతమంది ఇప్పటికైనా ఆలయ ఉన్నత అధికారులు అలాంటి వ్యక్తులను గుర్తించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**- లడ్డు కౌంటర్ వద్ద పనిచేయని నిఘా నేత్రాలు**

స్వామి వారి ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తుంటారు. ఆలయ పరిసరాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల నిఘా నేత్రాలు పనిచేయకుండా ఉన్నాయి. వాటిని పట్టించుకునే వారు లేరు తరచూ జరుగుతున్న నేపథ్యంలో వాటిని సరిచేయాలని భక్తులు కోరుచున్నారు మల్లన్న ఆలయానికి పర్మనెంట్ ఈవో లేకపోవడంతో ఎవరి ఇష్టం సారంగా వారు చలామణి అవుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్



**సంగారెడ్డి, నవంబర్ 3 (మనం న్యూస్ ప్రతినిధి):** రైతుల ధాన్యం సీరియల్ ప్రకారం తూకం వేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఆదివారం కంది మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన పి ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద రైతుల సీరియల్ రిజిస్టర్ కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకురాగానే రైతుల వివరాలు సీరియల్ ప్రకారం రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆ ప్రకారమే రైతుల ధాన్యం తూకం వేయాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తుర్పార బట్టి యంత్రాలు అకాల వర్షాలకు ధాన్యం పడకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉండాలన్నారు. ధాన్యం తేమ శాతం 17 లోపు ఉన్నప్పుడే తూకం వేయాలని సూచించారు. అధిక తేమ ఉన్న ధాన్యా నాణ్యత కోల్పోతుందన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని మిల్లులకు తరలించగానే వివరాలను ట్యాబ్ లలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద రైతుల తో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కొండలరావు, జిల్లా సహకారశాఖ అధికారి కిరణ్ కుమార్ కలెక్టర్ వెంట ఉన్నారు.



## కోట్లు వెచ్చించారు.... పర్యవేక్షణ మరిచారు


**కొండపాక, నవంబర్ 03, మనం న్యూస్:** ప్రజల సంక్షేమం కోసం, ప్రజల కోసం ప్రజాధనంతో నిర్మించిన కార్యాలయ భవనం సంవత్సరం గడపకముందే పెచ్చులు ఊడుతుంది. అధికారుల పర్యవేక్షణ లోపం, నాయకుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజాధనం వృధాగా మారింది. మండల కేంద్రమైన కొండపాకలో సుమారు 7 కోట్ల 80 లక్షల రూపాయలతో మండల సామూహిక కార్యాలయాన్ని గత సంవత్సరంలో ప్రారంభించారు. ప్రారంభించి సంవత్సరం గడపకముందే స్లాబ్ పెచ్చులూ డిపడడం, నెర్రలు పాయడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రభుత్వంలో ప్రజాధనానికి జవాబుదారితనంగా ఉండాల్సిన అధికారులు పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ తన లాభమే ధ్యేయంగా నాసిరక పనులతో ప్రజాధనం వృధాగా మారింది. ఐ ఓ సి భవనంలో తాసిల్దార్. ఎంపీడీవో. ఎంఈఓ. ఎన్ఆర్ఈజీఎస్ కార్యాల యాలు కొనసాగుతున్నాయి. ఎంఈఓ కార్యాల యంలో పై పెచ్చులు ఊడంతో సందర్శకులకు కనిపిస్తుంది. పెచ్చులూడినప్పు డు కార్యాలయం లో ఎవరు లేకపోవడం వల్ల ప్రమాదం తప్పినట్లు తెలిసింది. ప్రజల సందడి ఉన్నప్పుడు పడితే ప్రమాదం జరిగేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉద్యోగుల సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి

- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు
- రాష్ట్ర మంత్రులు తుమ్మల, పొంగులేటి



**ఖమ్మం, నవంబర్ 3(మనం బ్యూరో):** ఉద్యోగులు సహకరిస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. ఆదివారం గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి వారి మామిడి తోటలో తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ (టి.జి.ఈ.జే.ఏ.సి.) ఆధ్వర్యంలో నిర్వహించిన సకల ఉద్యోగుల కార్తీక మాస వన సమారాధన, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ అతిథులుగా హాజరయ్యారు. ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు, చైర్మన్ మారం జగదీశ్వర్ లు ఆత్మీయ అతిథులకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఉద్యోగులు కోరుకున్న మార్పు ప్రకారం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ముఖ్యమంత్రి ధైర్యం చేసి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. బ్యాలెట్ పేపర్ లలో ప్రభుత్వ ఉద్యోగులు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజల అవసరాలు గమనించే ఉద్యోగులు ఇచ్చిన తీర్పుగా ఇది భావిస్తామని, ప్రజల కష్టాలను తీర్చగలిగేది ఉద్యోగులు మాత్రమేనని అన్నారు. ప్రజలు తమకు జరిగే మంచిలో అధికారుల, ఉద్యోగుల పేర్లు శాశ్వతంగా గుర్తు పెట్టుకుంటారని మంత్రి తెలిపారు. ఉద్యోగుల కష్టాన్ని, త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. 40 సంవత్సరాలుగా తన హయాంలో పనిచేసిన అధికారుల కారణంగానే ప్రజలు తనను గుర్తు పెట్టుకున్నారని, రోడ్డు వేసిన, నీటిపారుదల పనులు జరిగిన, అభివృద్ధి కార్యక్రమాల్లో ఉద్యోగుల శ్రమ ఉందని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారని, పూర్వ వైభవం తీసుకుని రావడంలో ఉద్యోగులు దృష్టి సారించాలని అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ప్రతి అంశాన్ని అందించడం ప్రభుత్వ బాధ్యతని, బాకీలను దశల వారీగా చెల్లిస్తూ ఉద్యోగులకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఉద్యోగులకు తెలుసని, పేద ప్రజలు, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉద్యోగులు నిజాయితీగా పని చేసే శక్తిని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్ర సాధనలో 204 ఉద్యోగ సంఘాలు ఏకధాటిగా పోరాటం చేశాయని, వీరి పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం రావాలని ఉద్యోగుల కోరడంతో నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏ ఉద్యోగి, మహిళా, రైతు, జర్నలిస్టులు వారి అభిప్రాయాన్ని స్వేచ్ఛగా తెలిపే అవకాశం లేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు అవుతుందని, ఉద్యోగులకు భరోసా కల్పించడమే కాకుండా ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో దుబారాలు చేయకుండా జాగ్రత్తగా ఖర్చు చేస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు చెల్లించడంతో పాటు గత ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన డీఏ లను క్రమ పద్ధతిలో మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సీఎం చర్చించారని, ఆర్థికేతర ఇబ్బందులను వచ్చే మార్చి లోపల పూర్తి చేస్తామని అన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఉద్యోగులు సంతృప్తి చెందే విధంగా,వారి ముఖంలో చిరునవ్వు వచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులేని సమస్యలను ఈ సంవత్సరం క్యాలెండర్ మారే లోపల పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. గత ప్రభుత్వాలు ఖమ్మం జిల్లాను అశ్రద్ధ చేసిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఖమ్మం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆనాటి ప్రభుత్వంలో ఉద్యోగులకు స్వేచ్ఛ, గౌరవం లేదని, అనేక ఇబ్బందులు పెట్టారని మంత్రి గుర్తు చేశారు. గతంలో టీచర్ల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా టీచర్లకు బదిలీలు, పదోన్నతులు కల్పించిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఏ ఉద్యోగిని ఎటువంటి ఇబ్బందులకు పెట్టదని తెలిపారు. కొంతమంది ప్రశాంత వాతావరణం పాడు చేసే విధంగా అపోహలు సృష్టిస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేస్తూ ఉద్యోగులపై భారం తగ్గిస్తున్నామని అన్నారు.ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ, గత 10 నెలల కాలంలో నిర్బంధ ప్రభుత్వం పోయి ప్రజాస్వామ్య ప్రభుత్వం వచ్చాక మన హక్కుల గురించి ప్రశ్నించే స్వేచ్ఛ మనకు లభించిందని, సీఎం మన సమస్యల పరిష్కారం కోసం మనతో సుదీర్ఘంగా చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. గత పది సంవత్సరాలలో ఉద్యోగుల జేఏసీ లేదని, సర్వీస్ రూల్స్ లేవని , ప్రశ్నిస్తే ప్రతిబంధకాలు, క్రిమినల్ కేసులు నమోదు చేశారని అన్నారు. రాబోయే మార్చి తర్వాత ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారని, దీపావళి తర్వాత ఆర్థికేతర సమస్యలు పరిష్కరించడంతో పాటు పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించాలని సీఎం ఆదేశించారని తెలిపారు. రైతులు, మహిళలతో పాటుగా ఉద్యోగులు కూడా ప్రభుత్వానికి ప్రాధాన్యమేనని సీఎం తెలిపారని, ప్రతి ఒక్కరితో చర్చించి ఇచ్చిన మాటలు అమలు చేస్తామని అన్నారు. ఉద్యోగుల ఐకాస రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ రావడానికి ఖమ్మం జిల్లా చైతన్యం కారణమని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించి సమస్యల పరిష్కారానికి సీఎం ముందుకు వచ్చారని అన్నారు. ఉద్యోసమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణతో పాటు ఆర్కెస్ట్రా, చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశిష్టంగా అలరించాయి.జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న అన్నం శ్రీనివాస రావును, వనజీవి రామయ్యలను, సీనియర్ సిటిజన్ రిటైర్డ్ ఉద్యోగులను ఉద్యోగ సంఘాల తరపున ఉద్యోగుల ఐకాస రాష్ట్ర చైర్మన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, శాసనమండలి సభ్యులు ఏ. నర్సిరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, టీజీఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్య నారాయణ, టి.జి. ఓ. జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేదాద్రి, టి.జి.హెచ్.డబ్ల్యు.ఓ. జిల్లా అధ్యక్షులు కోటిపాక రుక్మారావు, దేవరకొండ సైదులు, నాగిరెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.



## పేరు 'చిన్నా' మనసు పెద్దది

- చిన్నా విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**కారేపల్లి , నవంబర్ 3 (మనం న్యూస్) :** పేరు మాత్రమే చిన్నా అని, మనసు మాత్రం నిరంతరం ప్రజాసేవ కోసం తపనపడే పెద్ద మనసు ధారావత్ చిన్నా సొంతం అని వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ అన్నారు. ఆదివారం కారేపల్లి మండల పరిధిలోని సూర్య తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ధారావత్ చిన్నా విగ్రహాన్ని అభిమానులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని వైరా శాసనసభ్యులు మాలోత్ రామ దాసు నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సమాజంలో మృతి చెందిన తొమ్మిదో రోజునే మరచిపోయే పరిస్థితులు ఉన్నాయని, అటువంటిది సంవత్సరం గడచినా మరిచిపోకుండా చిన్నా విగ్రహావిష్కరణ చేపట్టడం చిన్నా పట్ల గ్రామ ప్రజలకు ఉన్న అభిమానాన్ని చాటుతుం దన్నారు. భౌతికంగా మనిషి మాత్రమే దూరమయ్యాడని అతని సేవలు గ్రామంలో కనిపిస్తూనే ఉంటాయన్నారు. సూర్య తండా గ్రామాన్ని చిన్నా ఏవిధంగా అభివృద్ధి చేయాలని ఆలోచించాడు ఆ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు తోడుంటానని హామీ ఇచ్చారు. చిన్నా ఆశయాల దిశగా గ్రామాభివృద్ధి ద్యేయంగా ప్రజలందరూ కలిసి నడవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవ్లా నాయక్ మాట్లాడుతూ 2006వ సంవత్సరం నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన సందర్భంలో మొదలైన అవినాభావ సంబం, దం వర్ణించలేనిది అన్నారు. నిధులు లేకపోయినా సొంత ఖర్చులతో, సొంత స్థలంలో భావి తవ్వించి ప్రజలందరికీ మంచినీటి సౌకర్యాన్ని అందించిన మహోన్న తమైన వ్యక్తిత్వం చిన్నా సొంతం అన్నారు. బంధువైన ఎప్పటికీ ఒక మంచి మిత్రుడు గానే తోడుండేవాడని భావోద్వేగానికి గురయ్యారు. చిన్నా ఆశయాలను కొనసాగించే దిశగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నా రు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోతు పద్మావతి రాందాస్, మాజీ ఎంపీటీసీ పార్వతి, మాజీ సర్పంచ్ హచ్చు, చందావత్ హరిదాస్, ధారావత్ గౌతమ్, చందావత్ వినోద్, జర్పల ప్రసాద్, ఆంగోత్ రవి, బాదావత్ రాజు, భానోత్ లక్ష్మణ్, చందావత్ శంకర్, కాంతారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చెలరేగిన మావోయిస్టులు

- సంతలో జవాన్లపై దాడి
- ఇద్దరు జవాన్లకు తీవ్రగాయాలు



**చర్ల, నవంబర్ 3 (మనం న్యూస్) :** ఛత్తీస్‌ఘడ్ లో మావోయిస్టులు చెలరేగిపోయారు. వరుస ఎన్ కౌంటర్ లలో సహచరులను కోల్పోతున్న మావోయిస్టులు ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నారు. అదును చూసి వారాంతపు సంతలో గస్తీ కాస్తున్న జవాన్ లపై మెరుపుదాడికి దిగారు. సుక్మా జిల్లా జేగురుగొండ వారాంతపు సంతలో గస్తీకాస్తున్న కరాటం దేవ, సోది కన్నా అనే ఇద్దరు డిఆర్జి జవాన్ లపై మావోయిస్టులు కత్తులతో దాడికి దిగి తీవ్రంగా గాయపరిచారు. సంతకు వచ్చిన మావోయిస్టు యాక్షన్ టీం సభ్యులు సామాన్య జనంలా తిరుగుతూ అకస్మాత్తుగా దాడికి పాల్పడంతో జవాన్లు నిర్ఘాంత పోయారు. రెప్పపాటులో దాడి జరగడంతో జవాన్లు రక్తపు మడుగులో కిందపడిపోయారు. మావోయిస్టులు జవాన్ల వద్ద గల రెండు ఇన్సాస్ రైఫిల్లను తమ వెంట తీసుకువెల్లారు. గాయపడ్డ జవాన్ లను జేగురుగొండ ప్రభుత్వ వైద్యశాలలో ప్రదమ చికిత్స అందించి మెరుగయిన వైద్యం కోసం హెలికాప్టర్ ద్వారా సుక్మా జిల్లా వైద్యశాలకు తరలించనున్నట్లు పోలీస్ అదికారులు వెల్లడించారు. మావోయిస్టుల దాడి సందర్భంగా సంతలో గందరగోళ వాతావరణం నెలకొన్నది. వెంటనే భద్రతా దళాలు సంతను చుట్టుముట్టి గందరగోళ వాతావరణం అదుపులోకి తెచ్చారు. దాడికి పాల్పడ్డ మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టినట్టు జిల్లా ఎస్పి కిరణ్ చవాన్ తెలిపారు.



## వైకుంఠ దామం ఆక్రమణ పల్లీపంట సాగుచేసిన రైతు

**చర్ల, నవంబర్ 3 (మనం న్యూస్) :** కబ్జాకు కాదేది అనర్హం అనుకున్నాడు ఓరైతు. అనుకున్నదే తడువుగా వైకుంఠ దామం ను ఆక్రమించుకొని అందులో పల్లీపంటను సాగుచేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బంది విషయం అదికారుల దృష్టికి తీసుకు తీసుకు వచ్చిన పాపానపోలేదు. చర్ల మండలం కేశవాపురం గ్రామ పంచాయతీ పరిది గుంపెనగూడెం గ్రామంకు సంబంధించిన వైకుంఠ దామంకు దండుపేట సమీపంలోని తాలిపేరు నది ఒడ్డున నిర్మించారు. పంచాయతీ గ్రామ పరిదిలో ప్రభుత్వ భూమి ఎక్కడా లేకపోవడంతో గత్యంతరం లేక నది ఒడ్డునే వైకుంఠ దామం నిర్మించారు. అయితే అప్పటికే ఆ భూమి ఒక రైతు ఆదీనంలో ఉంది. ప్రభుత్వ భూమి అయినప్పటికీ సదరు రైతు అనేక ఆ భూమిలో సంవత్సరాలుగా పంటలను సాగు చేసుకుంటున్నాడు. ఎట్టకేలకు ఐదేల్ల క్రితం అక్కడ వైకుంఠ దామం నిర్మించారు. తాలిపేరు నదిని ఆనుకొని నిర్మించడంతో వర్షాకాలం వరదల సమయంలో ఇది నీట మునుగుతుంది. దీనికి తోడు గ్రామస్తులు ఐదేల్లలో కేవలం ఒకటి రెండు సార్లు మాత్రమే వైకుంఠ దామం ఉపయోగించారు. గ్రామస్తులు ఎవరు మృతి చెందినా వైకుంఠ దామం ను ఉపయోగించకుండా తాలిపేరు నదిలో దహన, ఖనన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. దీనికి తోడు గ్రామ పంచాయతీ అదికారులు ఇక్కడ సరైన సదుపాయాలు కల్పించకపోవడంతో నిరుపయోగంగా మారింది. దీంతో సదరు రైతు వైకుంఠ దామం ఆక్రమించి పల్లీపంటను సాగుచేసాడు. ప్రస్తుతం పంట మొక్క దశకు చేరుకున్నా సంబంధిత పంచాయతీ కార్యదర్శి పట్టించుకోక పోవడం గమనార్హం. నేటి వరకూ సదరు రైతు పంటసాగు చేసిన విషయం సంబంధిత అదికారుల దృష్టికి తీసుకురాలేదు. అదికారులు ఇప్పటికయినా ఆక్రమణకు గురయిన వైకుంఠదామం ను స్వాదీన పరుచుకొని ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

**నాదృష్టికి రాలేదు**

వైకుంఠ దామం ఆక్రమణకు గురయిన విషయం నా దృష్టికి రాలేదు. పంచాయతీ కార్యదర్శి నుండి వివరణ కోరతాను. ఆక్రమణను తొలగించి భూమిని స్వాధీనం చేసుకుంటాము. రెవిన్యూ సిబ్బందితో సర్వే చేయించి హద్దులు వేయిస్తాము.

-ఎస్ కే వలీ హజ్రత్, మండల పంచాయతీ అధికారి, చర్ల

## 5న గిరిజన సమ్మేళనం

**ఖమ్మం, నవంబర్ 5(మనం న్యూస్):** ఈ నెల 5న ఖమ్మం లో జరుగు గిరిజన సమ్మేళనం కు వేలాదిగా తరలి రావాలని గిరిజన సంఘాలు ఉద్యోగ సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు బాలాజీ అధ్యక్షతన బంజారా భవన్ లో జరిగిన గిరిజన ఉద్యోగ సంఘాల సంయుక్త సమావేశం లో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరామ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్, తెలంగాణ గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ వీరన్న నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బస్కినాయక్, ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు భూక్యా మంగ్యా నాయక్, తెలంగాణ గోర్ బంజారా ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ లు మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం నిరంతరం పోరాడిన గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు గుగులోత్ ధర్మ ప్రధమ వర్ధంతి సందర్భంగా ఖమ్మం లో భారీ ప్రదర్శన ర్యాలీ తోపాటు భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే సమ్మేళనానికి భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలు రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం భవిష్యత్తులో గిరిజనులు ఐక్యంగా పోరాడి నిలబెట్టుకుం దామని అభిప్రాయపడ్డారు. సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు మూడు గన్యా నాయక్ గుగులోత్ కుమార్ , రాష్ట్ర కమిటీ సభ్యులు కునుసోత్ షణ్ముఖ్ నాయక్, అజ్మీర సైదులు,హలవత్ నర్సింహారావు లావిడ్యా సంపు నాయక్, తెలంగాణ గిరిజన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర కిషన్ నాయక్, సేవాలా ల్ సేన జిల్లా అధ్యక్షులు, నెహ్రూ నాయక్, విజయ రాజు నాయక్, డుంగ్రోత్ శంకర్, ఉద్యోగ సంఘ నాయకులు, అజ్మీర రాందాస్ నాయక్, టిటిఎఫ్ రాష్ట్ర నాయకులు బానోత్ రాములు నాయక్, మోహన్ రాథోడ్, బాలా కృష్ణ చౌహాన్, మారుతి రత్నకర్, గుగులోత్ నాగేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి కట్టడాలు పర్యావరణానికి హితం

- కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 3 (మనం ప్రతినిధి):** మట్టితో సాంప్రదాయ కట్టడాలు, గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో, పర్యావరణానికి అనుకూలంగా, మంచి మన్నిక గలిగిన నిర్మాణాలను సహాయప డటం ప్రధాన లక్ష్యంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 'ర్యామ్డ్ ఎర్త్ ఫౌండేషన్, సిఎస్ఇబి ' పద్ధతులతో మట్టి నిర్మాణాన్ని ప్రారంభించిందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఈ విధానం నేర్పించేందుకు అవసరమైన మిషనరీ తెప్పించి, బెంగళూరుకు చెందిన శిక్షకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ద్వారా సాంప్రదాయ మట్టి నిర్మాణాలకు ఆధునిక సాంకేతికను జోడించి, పటిష్టమైన, చక్కటి భవనాలు నిర్మించడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే మంగళ బుధవారాలలో రెండు రోజుల శిక్షణ భద్రాచలంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్లో బెంగళూరుకు చెందిన శిక్షకుడిచే ట్రైనింగ్ ఇవ్వబడుతుందని, జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుండి కొంతమందిని ఎంపిక చేసి సుమారు 50 మందికి ఇంజనీరింగ్ శాఖ, డిఆర్డిఏ(ఎన్ఆర్ఈజీఎస్ / సెర్ప్ )నుండి, ఐటిఐ, విద్యాశాఖ నుండి టీచర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు తాపీ మిత్రులకు ఈ విధానం గురించి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ విధానాలతో పెరిగిన రైతు రుణం

**ఎమ్మెల్యే మాలోత్ రాంబాబు**



కారేపల్లి , నవంబర్ 3 (మనం న్యూస్) : గత బిఆర్ఎస్ ప్రభుత్వం విధానాలతో రైతుల అప్పు రెండింతలుగా పెరిగిందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాంబాబు విమర్శించారు. ఆదివారం కారేపల్లి మండలం లోని కారేపల్లి క్రాస్ రోడ్డు లో సహకార ప్రభుత్వ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఏకకాలంలో రైతు రుణమాఫీ చేస్తానని మభ్యపెట్టి రైతుల రుణాన్ని రెండింతలు పెంచి మోయలేని భారాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం మోపిందన్నారు. అప్పుల కుప్పగా టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని చేసిందని, అభివృద్ధి శూన్యం అన్నారు. ఇచ్చిన మాటను తూచా తప్పకుండా పాటించే నైజం కాంగ్రెస్ పార్టీ సొంతం అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం రెండు లక్షల రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. వైరా నుండి రుణమాఫీ పథకాన్ని ప్రారంభించి 18 వేల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేసిందన్నారు. సింగరేణి మండలంలో 3800 మంది రైతులకు సుమారు 34 కోట్ల రూపాయల రుణమాఫీ అమలైంది అన్నారు. రెండు లక్షల లోపు రుణం కలిగి ఉండి అనివార్య కారణాలతో రుణమాఫీ వర్తించని రైతులు భయపడాల్సిన పనిలేదని డిసెంబర్ 9 లోపుగా అందరికీ అమలవుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకెళుతున్నామన్నారు. సీతారామ ప్రాజెక్టుతో సింగరేణి మండలం లోని ప్రతి ఎకరానికి నీళ్లు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. దళారుల నుండి కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని సన్నావోడ్లకు కింటాకు 2320 రూపాయలు, లావు రకం వడ్లకు 200300 రూపాయలు చెల్లించడంతోపాటు అదనంగా కింటాకు 500 రూపాయల బోనస్ను అందజేసి రైతులపై ఉన్న ప్రేమను కాంగ్రెస్ ప్రభుత్వం చాటిందన్నారు. ధాన్యం విక్రయించిన 15 రోజులలోపు ఎటువంటి దళారి ప్రమేయం లేకుండా రైతులకు పైకం అందేలా చర్యలు తీసుకుందన్నారు. భవిష్యత్తులో ఇదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరి కోసం అహర్నిశలు పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కే.నవీన్బాబు, ఎంపీడీవో సురేందర్, తహశీల్దార్ సంపత్కుమార్, ఏవో అశోక్కుమార్, సోసైటీ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, కొత్తూరి రామారావు, డేగల ఉపేందర్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు బానోత్ రామ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాప్, నర్సింగ్ శ్రీనివాసరావు, ఆలోత్ ఈశ్వరి నందరాజ్, బానోత్ దేవ్లా, గుగులోత్ భీముడు, తోటకూరి రాంబాబు, దారావత్ భద్రునాయక్, బోళ్ళ రమేష్, సొందు, బోడా సెట్రాం, ఎండీ.యాకూబ్ అలీ, వాంకుడోత్ గోపాల్, పెద్ద బోయిన ఉమాశంకర్, శ్రీను రెడ్డి, కడియాల సుధాకర్, అడప పుల్లారావు, మల్లెల నాగేశ్వరరావు, ఎండి అనిఫ్, తొగర శ్రీను, హట్కర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## డీఎస్సీలో కొలువులు సాధించడం అభినందనీయం

**భద్రాచలం, నవంబర్ 3(మనం న్యూస్):** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డిఎస్సిలో నూతనంగా కొలువులు సాధించిన విద్యావంతులు నరేష్ బాబు, సాయిరాం కృష్ణ, వినోద్ కృష్ణలకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు నక్కా ప్రసాద్, రజనీ టాప్ రాము ,యువజన నాయకులు యం.డి నవాబ్, మల్లెల లోకేష్, విజయ్-ప్రేమ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో సైకిల్స్ పంపిణీ

**భద్రాచలం, నవంబర్ 3 (మనం న్యూస్) :** రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో విద్యార్థినులకి రూ.32,000 విలువ చేసే 5 సైకిల్స్ పంపిణి కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ అధ్యక్షుడు దార బాలాజీ, సభ్యులు స్థానిక రెడ్డి భవనం నందు విద్యార్థినులకి అందచేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షుడు దార బాలాజీ మాట్లాడుతూ భద్రాచలం రోటరీ క్లబ్ , రోటరీ క్లబ్ హైదరాబాద్ నార్త్ వారు సంయుక్తంగా ఏర్పాటు చేశామని చెప్పారు. కార్యదర్శి విద్యాసాగర్, కోశాధికారి శ్రీనివాస్, ఇమ్మిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ మహాలక్ష్మీ, ప్రెసిడెంట్ ఎలెక్ట్ పలివెల రవి కుమార్, ప్రోగ్రాం చైర్మన్ ప్రభాకర్ గుప్త పాస్ట్ ప్రెసిడెంట్స్ రాంబాబు, మునికేశవ్, రఫీ, మధు, బ్రహ్మ రెడ్డి, వసంతరావు, రాజారెడ్డి, చైతన్య,వైస్ ప్రెసిడెంట్ అజీమ్, చలపతి, శ్రీధర్ రెడ్డి, సాంబశి వరావు, బందు నరసింహ రావు, పాషా, శేషుకుమార్, వెంకటేశ్వర్లు, గ్లాడ్ స్టోన్, పాల్గొన్నారు.

# రాష్ట్ర సంపద పేద ప్రజలకు ఉపయోగపడాలి

## ముఖ్యమంత్రితో సహా మంత్రి మండలి 18 గంటలు పని చేస్తున్నాం

### బడుగు బలహీన వర్గాల కోసమే తెలంగాణ ఏర్పాటు

### పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో అన్ని వర్గాలకు మొండి చెయ్యి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**సూర్యాపేట/గరిడేపల్లి (మనం న్యూస్):** గడిచిన 10 ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ నేతలు సంక్షేమ విద్యార్థుల మెస్ చార్జీలకు ఒక్క రూపాయి పెంచలేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థులకు మిస్ చార్జింగ్ పెంచామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం జిల్లాలోని హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలోని గడ్డి పల్లి యంగ్ ఇండియా రెసిడెన్షియల్ నూతన పాఠశాల నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి ప్రజలనుదేశించి మాట్లాడుతూ.... బడుగు బలహీన వర్గాల కోసమే కోరి కొట్లాడి తెలంగాణ సాధించుకుందామని గుర్తు చేశారు పది సంవత్సరాల్లో గత ప్రభుత్వ హయాంలో ఎస్ఎల్బీసీ సొరంగంలో ఒక్క కిలోమీటర్లు తవ్వలేదు కానీ తమ ప్రభుత్వంలో 20 నెలల్లో ఎస్ఎల్బీసీ స్వరంగం ప్రాజెక్టు పూర్తి చేశామని గర్వంగా తెలిపారు భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపడుతున్నాం వెల్లడించారు మన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలలో వసతులు కల్పిస్తున్నామని బి ఆర్ఎస్ ప్రభుత్వం గత ఏడాది రెసిడెన్షియల్ పాఠశాలలకు 70 కోట్లు మాత్రమే నిధులు కేటాయించింది అలా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే ఏడాది లోనే 5 వేల కోట్ల నిధులు కేటాయించి నిరుపేద పిల్లలపై మాకు ఉన్న చిత్తశుద్ధి ఏంటో మరోసారి చాటి చెప్పామన్నారు ప్రగతిశీల భావాలతో ముందుకు పోవాలని అద్భుతమైన తెలంగాణ ను ఆవిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు యావత్ మంత్రిమండలి రోజుకు 18 గంటల పాటు పని చేస్తూ ప్రజలకు అండగా నిలబడ్డామన్నారు తెలంగాణ రాష్ట్ర సంపద ప్రజలకు ఉపయోగపడాలి పాలకులు పంచుకోవడానికి కాదని స్పష్టం చేశారు 7 లక్షల కోట్ల అప్పులు భారం మాత్రం రాష్ట్రానికి వదిలి వెళ్లారు గత పాలకులు పదేళ్లపాటు ఈ వర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని వివరించారు. 2007 తర్వాత నిరుపేద విద్యార్థులు చదువుకునే సంక్షేమ వసతిగృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో మెస్, కాస్మోటిక్ ఛార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వం దీపావళి పండుగ రోజు 7.50 లక్షల మంది నిరుపేద విద్యార్థులు చదువుకునే సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెస్, కాస్మోటిక్స్ చార్జీలు ఒక్కసారిగా 40 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుందామని ఆ మేరకు ఆదేశాలు విడుదల చేశామని తెలిపారు. మూడు నుంచి ఏడవ తరగతి వరకు చదువుకునే విద్యార్థుల మెస్ చార్జీలు 950 నుంచి 1330కి పెంచామని, 8 నుంచి 10వ తరగతి వరకు చదువుకునే విద్యార్థుల మెస్ చార్జీలు 1100 ఉండగా వాటిని 1540కి పెంచామని తెలిపారు. ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థుల మెస్ చార్జీలు 1500 ఉండగా 2100 పెంచామన్నారు. విద్యార్థుల పరిశుభ్రతను దృష్టిలో పెట్టుకొని ఇచ్చే కాస్మోటిక్ చార్జీలు పదేళ్ల పాలనలో ఒక్క రూపాయి కూడా పెంచకుండా ఏడు లక్షల కోట్ల అప్పు చేసి తగుదునమ్మా అంటూ మా ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. నేటి మన బిడ్డలే రేపటి పౌరులు వారిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు 8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉన్న కాస్మోటిక్ చార్జీలు 55 నుంచి 175 కు పెంచామన్నారు. మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు ఉన్న కాస్మోటిక్ చార్జీలు 75 నుంచి 150 కి పెంచామన్నారు. 8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థినిల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారి కాస్మోటిక్స్ చార్జీలను 62 రూపాయల నుంచి 200 పెంచామన్నారు. పేద బిడ్డల ఉజ్వల భవిష్యత్తు కోసం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖ్చనా భరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ భూమి పూజలో పాల్గొనడం ఈరోజు విద్యారంగానికి చారిత్రాత్మకం అని అభివర్ణించారు. నాలుగో తరగతి నుంచి 12వ తరగతి వరకు అన్ని వర్గాల విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ అందరూ ఒకే చోట చదువుకునేలా అద్భుతంగా నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ పాఠశాలలో అద్భుత క్రీడా ప్రాంగణాలు, ఇంగ్లీష్ మీడియం లో విద్యా బోధన.. మన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా 25 ఎకరాల ఆహ్లాదకర వాతావరణంలో సకల సౌకర్యాలతో నిర్మిస్తున్నామని వివరించారు. విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులు కూడా ఈ పాఠశాల ప్రాంగణంలో ఉండేలా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్ మంత్రిమండలి ఆలోచించి ఇంటర్నేషనల్ స్కూల్స్కు డిజైన్లు ఇచ్చే ప్రపంచ స్థాయి ఆర్కిటెక్ట్ కు బాధ్యతలు అప్పగించామని ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను నిర్మిస్తామన్నారు. ప్రధానంగా విద్య, వైద్యం పై దృష్టి పెట్టి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. పాఠశాలలు పెట్టడమే కాదు వాటికి నిధులు కేటాయించి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. గత ప్రభుత్వం గత ఏడాది రేజించల్ పాఠశాలలకు 70 కోట్లు మాత్రమే కేటాయించింది, కానీ మా ప్రభుత్వం ఇదే రంగానికి ఒకే ఏడాదిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం ఐదు వేల కోట్లు కేటాయించాం అంటే పేద పిల్లల భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ఏంటో మీ అందరూ గమనించాలని అన్నారు. ప్రతి పైసా పోగు చేసి ప్రజల కోసం ఖర్చు పెడతాం సంపద సృష్టిస్తాం, పేదలకు పంచుతాం పేదల కోసం కష్టపడతామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ప్రారంభించేలా ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. నల్గొండ జిల్లాలో సస్యశ్యామలం చేస్తామని చెప్పిన గత పాలకులు పదేళ్ల కాలంలో ఒక్క కిలోమీటర్ సొరంగం తొవ్వకం పూర్తి చేయలేదని విమర్శించారు. మొత్తం 42 కిలోమీటర్ల సొరంగ మార్గం కాగా 32 కిలోమీటర్లు కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే తవ్వితే.. మిగిలిన 10 కిలోమీటర్లలో ఒక్క కిలోమీటర్ కూడా పదేళ్లు పాలించిన బి ఆర్ఎస్ పాలకులు పూర్తి చేయలేదని విమర్శించారు. మేం అధికారంలోకి రాగానే ఎస్ఎల్బీసీ దగ్గర సమీక్ష సమావేశం పెట్టి ప్రతి నెల ఎంత పని జరిగితే అంత మొత్తానికి వెను వెంటనే నిధులు మంజూరు చేస్తామని చెప్పాం, 20 నెలల్లో ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి తాను ఎస్ ఎల్ పి సి దగ్గర సమీక్ష చేసిన విషయాన్ని గుర్తు చేశారు.



# వైటీపీఎస్ పనులు స్పీడప్

- 2025 మే నెల నాటికి 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- తెలంగాణ రాష్ట్రంలో నూతన ఎనర్జీ పాలసీ
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**మిర్యాలగూడ నవంబర్ 03 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా దామరచర్ల మండల పరిధి వీర్లపాలెం వద్ద చేపడుతున్న యాదాద్రి థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ పనులు వేగవంతంగా నడుస్తున్నాయి ఈ ప్లాంట్ నుంచి 2025 మే నెల నాటికి ఐదు యూనిట్లు పూర్తి చేసి 4 వేల మెగావాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేసి అందిస్తామని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం యాదాద్రి థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ లో యూనిట్ 1 సింక్రనైజేషన్ (బొగ్గును మండించే) ప్రక్రియను, థర్మల్ పవర్ స్టేషన్ కు బొగ్గును అందించే రైల్వే (ర్యాక్ ల) వ్యాగన్ ను ప్రారంభించారు. ఇరిగేషన్, ఆర్ అండ్ బీ మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. ఇటీవల వైటీపీఎస్ లో యూనిట్ 2 లో సింక్రనైజేషన్ ప్రారంభించినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ, పరిశ్రమ, గృహ అవసరాలకు థర్మల్, సోలార్, హైడ్రో, పంప్ ఎనర్జీ వంటి రకరకాల విద్యుత్ ఉత్పాదనకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. విద్యుత్ డిమాండ్ మేరకు 2028 - 29 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 22,488 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని అంచనాలు చేసినట్లు తెలిపారు. 2034 - 35 నాటికి 31,809 మెగావాట్ల డిమాండ్ కు పెరిగే అవకాశముందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. సాంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు చెప్పారు. నిపుణులు, మేధావులతో, ప్రజల అభిప్రాయ సేకరణ అనంతరం అసెంబ్లీలో చర్చించి నూతన విద్యుత్ పాలసీని ప్రకటిస్తామని చెప్పారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వైటీపీఎస్ చైర్మన్ సందీప్ కుమార్, సుల్తానియా, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, వైటీపీఎస్ టెక్నికల్ డైరెక్టర్ అజయ్, ప్రాజెక్ట్ డైరెక్టర్ సచ్చిదానంద, చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య, టీపీసీ సీఈ శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ఉన్నారు.



# కామ్రేడ్ పొట్ల ఆశయాలు కొనసాగిస్తాం

**తిరుమలగిరి, నవంబర్ 3 (మనం న్యూస్):** ..కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య స్ఫూర్తితో భారతదేశంలో విప్లవం విజయవంతం కోసం పోరాడాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో సిపిఐ(ఎం.ఎల్) రాష్ట్ర కార్యదర్శి అమరుడు కామ్రేడ్ పొట్ల రామ నరసయ్య స్తూపనిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన 48వ వర్ధంతి సభలో గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ... నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి, చీకటి పాలన కొనసాగిస్తున్న రోజులలో నరహంతక వెంగళరావు హయాంలో కామ్రేడ్ పొట్ల రామనరసయ్య ను హైదరాబాద్ లోని మార్కెట్ దగ్గర అరెస్టు చేసి, నాటి వరంగల్ జిల్లా నర్సంపేట తాలూకా పాకాల చెరువు దగ్గర చిలకలగుట్ట అడవుల్లో కాల్చి చంపారని అన్నారు.ఆయన మరణించిన ఆయన ఆశయాలు శాశ్వతంగా ప్రజల గుండెల్లో నిలిచాయి అన్నారు. 48 సంవత్సరాలు అయినా నేటికీ ఆయన ఆశయాలు ఫలించలేదని ఆయన ఆశయాలు సాధించడానికి పార్టీ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు.కమ్యూనిస్టు పార్టీలు బలమైన విప్లవోద్యమాన్ని నిర్మించి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే పొట్ల రామనర్సయ్య నిర్మాణానికి ప్రజలు ప్రజాస్వామిక వాదులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోకినేపల్లి వేంకటేశ్వర రావు, గడ్డం సదానందం, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్, సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య,సీపీఐ జిల్లా నాయకులు ఎల్లంలా యాదగిరి, ఎంసిపిఐ(యు) నియోజక వర్గ అధ్యక్షులు రమేష్, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న,పేర్ల నాగయ్య, సీఐటియు నాయ కులు కొమ్ము సోమయ్య,పార్టీ డివిజన్ నాయకులు కందుకూరి కొండ య్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్ర కళ,ఉపాధ్యక్షులు సూరం రేణుక,సహాయ కార్యదర్శి సంతోషి మాత,పిడమర్తి లింగయ్య, సయ్యద్, చిత్తలూరి లింగయ్య, మామిడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తు..ఎర్రజెండాదే

**తిరుమలగిరి, నవంబర్ 03(మనంన్యూస్):** దేశ భవిష్యత్తు కమ్యూనిస్టులపై ఆధారపడి ఉందని, రానున్న రోజుల్లో ఎర్ర జెండా కు పూర్వ వైభవం రావడం ఖాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల 8వ మహాసభకు మహాసభలకుసిపిఎం మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, మిట్టపల్లిలక్ష్మి అధ్యక్ష వర్గంగా జరిగింది.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ పెట్టుబడి దారి విధానపతనం కాయం అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం కవస్తున్న హామీలు సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు. రైతుల రుణమాఫీ 40 శాతం మంది రైతుల అయిందని,రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని చెప్పారు.గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకురాలు మండల్ రెడ్డి సోమిరెడ్డి ఆవిష్కరి ంచారు.ఈ సందర్భంగా తిరుమలగిరి మండలంలో మూడు సంవత్స రాల కాలంలోసిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాలనివేదికను తిరుమలగిరి మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య ప్రవేశపెట్టారు. అంతకుముందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, బుద్ధదేవ్ భట్టాచార్య, పెన్నా అనంతరామ శర్మ, పిండి బొందయ్య లకు ఈ మహాసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ,మట్టి పెల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుపులుసు సత్యం,బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి,మండల కన్వీనర్గుమ్మడపల్లి ఉప్పలయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ యాదగిరి, అర్వపల్లి మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య,కడెం లింగయ్య,మిట్టపల్లి లక్ష్మి,మల్లేష్, వనం సోమయ్య, చిత్తలూరి సోమయ్య,బందెల అబ్రహం,పోతురాజు వెంకటయ్య,కటారి, బిక్షం, నాగార్జున, సోమయ్య, కలమ్మ పాల్గొన్నారు.

## నల్లగొండలో కానిస్టేబుల్ ఆత్మహత్య

**నల్లగొండ, నవంబర్ 3 (మనం న్యూస్):** భార్యతో గొడవల కారణంగా నల్లగొండ పట్టణంలోని పూజిత అపార్ట్మెంట్లో శనివారం కలుకూరి రవిశంకర్ (40) అనే కానిస్టేబుల్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు యాదగిరిగుట్ట లో ట్రాఫిక్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు. కానిస్టేబుల్ ఆత్మహత్యకు సంబంధించి నల్లగొండ టూ టౌన్ ఎస్త్సె రావుల నాగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నార్కెట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన రవిశంకర్ కు స్వాతి అనే మహిళతో 17 సంవత్సరాల క్రితం జరిగింది. స్వాతి నార్కెట్ పల్లి డిపోలో కండక్టర్ గా పనిచేస్తోంది. గత కొంతకాలంగా వీరిద్దరి మధ్య మనస్పర్ధలు ఉన్నాయని ఎస్త్సె నాగరాజు చెప్పారు. శుక్రవారం రవిశంకర్ చెరువుగట్టులోని తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్ళాడు. శనివారం మధ్యాహ్నం నల్లగొండ పట్టణంలోని తన ఇంటికి వచ్చిన రవిశంకర్ బెడ్ రూమ్ లో పడుకుంటానని చెప్పి లోపలికి వెళ్ళగా భార్య ఇద్దరు పిల్లలు హాల్లో ఉన్నారు. సాయంత్రం అయినా రవిశంకర్ బయటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ఆయన కోసం తలుపు కొట్టినా ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో బలవంతంగా తలుపులు తెరిచి చూడగా రవిశంకర్ ఉరివేసుకొని కనిపించాడు. మృతునికి బాబు , పాప ఉన్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్త్సె నాగరాజు చెప్పారు.



## అండర్ 19 కబడ్డీ జిల్లా జట్టు కెప్టెన్ గా ఎస్ఆర్ విద్యార్థి

**నల్లగొండ, నవంబర్ 3 ( మనం న్యూస్) :** అండర్ 19 కబడ్డీ నల్లగొండ జిల్లా జట్టు కెప్టెన్ గా స్థానిక ఎస్ఆర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న ఆర్. సంపత్ ఎంపికయ్యాడు. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన కబడ్డీ పోటిల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైనట్లు కోచ్ తెలిపారు. ఈ నెల 3, 4, 5 తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లాలో జరుగనున్న రాష్ట్ర స్థాయి అండర్ 19 కబడ్డీ పోటీలకు సంపత్ ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా సంపత్ ను ఎస్ఆర్ కళాశాలల చైర్మన్ వారదారెడ్డి, డైరెక్టర్ సంతోశ్ రెడ్డి, సీఈఓ సురేందర్ రెడ్డి అభినందించారు. కళాశాల నల్లగొండ జోనల్ ఇంచార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి ఆదివారం విద్యార్థిని అభినందించి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించాలని ఆకాంక్షించారు. అసిస్టెంట్ జోనల్ ఇంచార్జి సతీష్ రెడ్డీ, ప్రిన్సిపాళ్లు శ్రీనివాస్ రావు, రాజశేఖర్ రెడ్డి, కమలాకర్, పీఈటీలు లింగస్వామి, పరమేశ్, కోచ్ ఆవుల చంద్రశేఖర్ సంపత్ కు అభినందనలు తెలిపారు.

## హనుమాన్ స్వాముల సన్నిధానం షెడ్ నిర్మాణానికి సాయం

**మర్రిగూడ, నవంబర్ 3(మనంన్యూస్) :** మండలంలోని యరగాండ్లపల్లి గ్రామంలో కార్తీక మాసంలో గత 15 సంవత్సరాల నుండి హనుమాన్ భక్తులు హనుమాన్ స్వామి దీక్ష 41రోజు తీసుకోవడం జరుగుతుంది.స్వాములు ఉండడానికి సన్నిధానం పెద్దగా లేకపోవడముతో స్వాములు నర్సింహారెడ్డి సన్నిధానానికి రూము ఏర్పాటు చేయమని అడిగిన వెంటనే 1,35,000 రూపాయలు పెట్టి రేకుల షెడ్ కట్టిఇవ్వడం జరిగింది.నర్సింహారెడ్డి మాట్లాడుతూ దైవ చింతనతోనే మనషిక ప్రశాంతాత దొరుకుతుందని అన్నారు. ఆంజనేయ స్వాముల సన్నిధానం షెడ్డును పులిమామిడి నరసింహారెడ్డి.. ఏడు దొడ్ల కృష్ణారెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ఓపెనింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్,కాకులవారం అశోక్ రెడ్డి, ఎండీ ఇబ్రహీం, వనపర్తి యాదయ్య ,జమ్ముల వెంకటేష్ ,మామిడి అంజయ్య, నక్కరగోని మల్లయ్య, సీత వెంకటయ్య ,వల్లెంల ఎర్రన్న , అందుగుల ముత్యాలు ,కుక్కడపు వెంకటరమణ, పుప్పాల యాదయ్య , శివ పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**చండూరు, నవంబర్ 3 ( మనం న్యూస్ ):** చండూరు మండలం పుల్లెంల గ్రామంలో ఇటీవలే అనారోగ్య సమస్యతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుడు వట్టికోటి సైదులు కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి స్నేహం అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి మిత్రులు. పుల్లెంల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1998 - 99, పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించి రూపాయలు 60,000/- నగదును సేకరించి ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటిలేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమని భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మిత్రుడు వట్టికోటి సైదులు కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకూరి రమేష్, పాలకూరి శ్రీనివాస్ ,బొబ్బల శేఖర్ రెడ్డి,బొడ్డు సైదులు,భూతరాజు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## కవి రమేష్ కు జాతీయ పురస్కారం

**ఖమ్మం, నవంబర్ 3(మనం న్యూస్):** ప్రసిద్ధగాంచిన కృష్ణ కుమారి జాతీయ పురస్కారాన్ని ఖమ్మం కు చెందిన కవి, ప్రభుత్వ ఉపాధ్యాయులు కటుకోర్ఖ్వల రమేష్ ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో అరిగపూడీ పూర్ణ చంద్రరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సాహిత్య, కళా పురస్కారాల సభలో కవి రమేష్ ను ప్రముఖ సాహితీ పెద్దలు డా. జెల్ది విద్యాధర్,భగీరథ,నాళేశ్వరం శంకరం, జస్టిస్ టీ.రజనీ, ఫౌండేషన్ బాధ్యులు విజయ కుమార్, బిక్కీ కృష్ణ ఈ పురస్కారం తో ఘనంగా సన్మానించారు. రమేష్ రచించిన అగ్నిశిఖ కవితా సంపుటికి ఈ పురస్కారం లభించినట్లు తెలిపారు. కవి రమేష్ ప్రస్తుతం ఖమ్మం రూరల్ లోని తల్లంపాడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు.రమేష్ ను జాతీయ పురస్కారం వరించటం పట్ల జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ , జిల్లా తెలంగాణ సాహితి,ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

SPORTS మనం 8 స్పోర్ట్స్
సోమవారం 4 నవంబర్ 2024




## రెండేండ్లలో ఫిఫా వరల్ కప్..

# మెస్సీ డౌటేనా?




రెండేండ్లలో ఫుట్బాల్ పెద్ద పండుగ రాబోతోంది. ఇప్పటికే క్వాలిఫయర్ మ్యాచ్లు పూర్తికావడంతో అన్ని జట్లు ఫిఫా వరల్ కప్ కోసం సన్నద్ధమవుతున్నాయి. ఈ మెగా టోర్నీలో అర్జెంటీనా డిఫెండింగ్ చాంపియ న్గా ఆడనుంది. అయితే.. ఆ జట్టుకు 2022లో ట్రోఫీ అందించిన కెప్టెన్ లియోనల్ మెస్సీ వరల్ కప్ ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. ఇదే విషయంపై మెస్సీ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'మా జట్టు వరల్ కప్ కోసం సిద్ధమవుతోంది. అయితే.. అందుకు చాలా సమయం ఉంది. ఫుట్బాల్లో అప్పటివరకూ ఏదైనా జరగొచ్చు. అందుకని నేను ఎక్కువగా ఆలోచించడం లేదు. ప్రతిరోజు ఆటను ఆస్వాదించడంపైనే నా దృష్టంతా ఉంది' అని మెస్సీ వరల్ కప్ ఆడడంపై స్పందించాడు. ప్రస్తుతం మెస్సీకి 37 ఏండ్లు. మరో రెండేండ్లలో 39కి చేరుకుంటాడు. అయితే.. ఫిట్నెస్ రీత్యా మునపటిలా మైదానంలో చురుకుగా కదలడం కష్టమే. ఈ విషయం తెలిసిన మెస్సీ వరల్ కప్ ఆడడంపై స్పష్టత ఇవ్వలేకపోతున్నాడు. ఈమధ్య మెస్సీ గురించిన కొన్ని కథనాలు వైరల్ అవుతున్నాయి. రిటైర్మెంట్ తర్వాత అతడు కోచ్ అవతారం ఎత్తడం పక్కా అంటున్నారు కొందరు. అయితే.. మెస్సీ మాత్రం అందరిలా తాను కోచ్ అవ్వను అంటూ పెద్ద షాకిచ్చాడు. 'రిటైర్మెంట్ తర్వాత కోచ్ అవ్వడం నాకు ఇష్టం లేదు. వీడ్కోలు పలికాక ఏం చేయాలనే విషయం గురించి నాకు ఇప్పటికైతే ఐడియా లేదు. అయితే.. భవిష్యత్ గురించి ఆందోళన చెందకుండా.. రోజువారీ జీవితాన్ని ఆస్వాదిస్తాను. అందుకని ఫుట్బాల్ ఆడడం, సాధన చేయడం, జట్టు సభ్యులతో నవ్వుతూ ఉండడం.. ప్రస్తుతానికి ఇవే నా ప్రాధమ్యాలు' అని మెస్సీ వెల్లడించాడు.

## 2027 దాకా ఆర్సీబీతోనే కోహ్లీ!



**బెంగళూరు:** ఐపీఎల్ ప్రారంభ సీజన్ (2008) నుంచి రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) తరపున ఆడుతున్న రన్ మిషీన్ విరాట్ కోహ్లీ మరో మూడేండ్ల పాటు ఆ జట్టుతోనే కొనసాగనున్నాడు. ఈ విషయాన్ని స్వయంగా కోహ్లీనే 'ఆర్సీబీ బోల్ డైరీస్'లో వెల్లడించాడు.'ఈ సైకిల్ (2024-27) ముగిసేసరికి ఆర్సీబీలో నేను 20 ఏండ్ల కెరీర్ను పూర్తిచేసుకుంటా. అది నాకు చాలా ప్రత్యేకం. ఇన్నేండ్ల పాటు ఒకే జట్టుకు ఆడతానని నేను కలలో కూడా ఊహించలేదు. అని కోహ్లీ తెలిపాడు.

# బ్లాక్‌కాప్స్ క్లీన్‌స్వీప్

## మూడోది కివిస్‌దే.. భారత్ తొలిసారి వైట్ వాష్






మూడో టెస్టులోనూ భారత బ్యాటర్లు చేతులెత్తేశారు. 147 పరుగుల లక్ష్య ఛేదనలో టీమ్ఇండియా 121 పరుగులకే ఆలౌటైంది. దీంతో న్యూజిలాండ్ 25 పరుగుల తేడాతో విజయం సాధించింది. మూడు టెస్టుల సిరీస్లో భారత్ వైట్వాష్ కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అజాజ్ పటేల్ (6/57), గ్లెన్ ఫిలిప్స్ (3/42), మాట్ హెన్రీ (1/10) దెబ్బకు భారత్ కుప్పకూలింది. అజాజ్ తొలి ఇన్నింగ్స్లోనూ ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. భారత బ్యాటర్లలో రిషభ్ పంత్ (64) మినహా ఎవరూ రాణించలేదు. మూడు టెస్టుల సిరీస్ను కివీస్ 3-0 తేడాతో కైవసం చేసుకుంది. తొలి ఇన్నింగ్స్లో న్యూజిలాండ్ 235 పరుగులు చేయగా.. భారత్ 263 పరుగులకు ఆలౌటైంది. అనంతరం రెండో ఇన్నింగ్స్లో కివీస్ 174 పరుగులు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా అజాజ్ పటేల్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును విల్ యంగ్ సొంతం చేసుకున్నారు.

### మరికొన్ని విశేషాలు..

ఇంటా బయటా న్యూజిలాండ్ వరుసగా మూడు టెస్టుల్లో గెలవడం ఇదే తొలిసారి. భారత్ను వైట్వాష్ చేసిన నాలుగో జట్టు కివీస్. అంతకుముందు ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, వెస్టిండీస్ చేతిలో భారత్కు వైట్వాష్ తప్పలేదు.అత్యల్ప లక్ష్యాన్ని న్యూజిలాండ్ కాపాడుకోవడం ఇది రెండోసారి. ఇప్పుడు 147 పరుగుల టార్గెట్ను భారత్ ఛేదించలేకపోయింది. అంతకుముందు ఇంగ్లాండ్ (1978) 137 పరుగులను కివీస్ కాపాడుకుంది. ఓ టెస్టులో 200 కంటే తక్కువ టార్గెట్ను ఛేదించడంలో భారత్ విఫలం కావడం ఇది నాలుగోసారి. 1997లో విండీస్పై 120 పరుగులను కూడా ఛేదించలేకపోయింది.

**ఒకే టెస్టులో ఇద్దరు బౌలర్లు రెండు ఇన్నింగ్స్లోనూ ఐదేసి వికెట్ల ప్రదర్శన చేయడం విశేషం. భారత బౌలర్ రవీంద్ర జడేజా, కివీస్ స్పిన్నర్ అజాజ్ పటేల్ ఈ ప్రదర్శన చేశారు.**

**స్వదేశంలో వైట్వాష్ అయిన మూడో కెప్టెన్ రోహిత్ శర్మ. అంతకుముందు గుండప్ప విశ్వనాథ్ (1980), సచిన్ తెందూల్కర్ (2000) కెప్టెన్లుగా సిరీస్లను కోల్పోయారు.**

## ప్యాడ్ తగిలినా ఔట్ ఇస్తారా?

### అంపైర్లపై పంత్ ఆగ్రహం



అనూహ్య మలుపులు తిరిగిన ముంబై టెస్టులో 'రిషభ్ పంత్ ఔట్ కాకపోయి ఉంటే మనం గెలిచేవాళ్లం'.. ఈ మాట మనసులో అనుకోని అభిమానులు ఉండరు. 29 పరుగులకే 4 వికెట్లు పడిన దశలో క్రీజులోకి వచ్చిన పంత్ ఓ యోధుడిలా పోరాడాడు. పర్యాటక జట్టు స్పిన్ ఉచ్చును ఛేదిస్తూ పరుగులు దొంగిలించాడు. లంచ్ తర్వాత ధనాధన్ ఆడబోయిన పంత్ అనూహ్యంగా వెనుదిరిగాడు. అజాజ్ పటేల్ బౌలింగ్లో క్యాచ్ ఔట్ కోసం కివీస్ ఆటగాళ్లు అప్పీల్ చేయగా ఫీల్ అంపైర్ నాటౌట్ ఇచ్చాడు. కెప్టెన్ టామ్ లాథమ్ రివ్యూ తీసుకొని మరీ న్యూజిలాండ్ అతడి వికెట్ సాధించింది. అసలేం జరిగిందంటే..? లంచ్ అనంతరం ఎదురుదాడికి దిగిన పంత్ అజాజ్ పటేల్ ఓవర్లో వరుసగా రెండు బౌండరీలు బాదాడు. ఆ తర్వాత బంతిని డిఫెన్స్ చేయబోగా అది గాల్లోకి లేచింది. దాంతో, అది క్యాచ్ ఔట్ అని కివీస్ ఆటగాళ్లు అప్పీల్ చేశారు. రిప్లేలో స్పైక్ కనిపించడంతో టీవీ అంపైర్ పంత్ను ఔట్గా ప్రకటించాడు. ఇదే విషయమైన పంత్ ఫీల్ అంపైర్లతో వాగ్వాదానికి దిగాడు. 'బంతి నా ప్యాడ్కు తగిలింది' అని చెబుతూ వాళ్లపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. కానీ, టీవీ అంపైర్ నిర్ణయానికి కట్టుబడి జట్టును గెలిపించలేకపోయానే అనే బాధతో పెవిలియ న్ బాట పట్టాడు. పంత్ వివాదాస్పదంగా ఔట్ కావడ ంపై మ్యాచ్ అనంతరం సారథి రోహిత్ శర్మ స్పందించాడు. 'టీవీ అంపైర్ పంత్ను ఔట్ అని చెప్పడంతో షాకయ్యాను. డీఆర్ఎస్ విధానం ఎవరికైనా ఒకేలా ఉండాలి. ఒకవేళ రీప్లేలో స్పష్టంగా తెలియనప్పుడు ఫీల్ అంపైర్ నిర్ణయమే ఫైనల్ కావాలి' అని హిట్మ్యాన్ అన్నాడు.



## సైలెంట్ కిల్లర్ కన్నడ బ్యూటీ

కన్నడ బ్యూటీ టాలీవుడ్లో ఆరంగేట్రంతోనే వేవ్స్ క్రియేట్ చేస్తోంది. సైలెంట్ కిల్లర్ లా దూసుకొస్తున్న ఈ బ్యూటీ పేరు రుక్మిణి హైదరాబాద్లో సల్మాన్.. చుట్టూ టెన్షన్ టెన్షన్! ఈ చిత్రం ఇటీవలే విడుదలైంది. నటిగా రుక్మిణికి మంచి మార్కులు పడ్డాయి. అదే క్రమంలో రుక్మిణి వసంత్కి టాలీవుడ్ లో విజయ్ దేవరకొండ సహా పలువురి సినిమాల్లో ఆఫర్లు వచ్చాయి. రుక్మిణి వసంత్ను పలువురు చిత్రనిర్మాతలు సంప్రదించారని, వాస్తవానికి దాదాపు డజను స్క్రిప్టు విన్నా కానీ దేనికీ సంతకం చేయ డానికి పెద్దగా ఆసక్తి చూపలేదని తెలిసింది. కానీ ఆమె దానిని తిరస్కరించిందని కూడా కథనాలొచ్చాయి. టాక్సిక్ యశ్.. ఇది క్రేజీ లీక్ తమిళంలో టాప్ స్టార్స్ విజయ్ సేతుపతి, శివకార్తికేయన్లతో సినిమాలకు సంతకాలు చేసింది. శివ రాజ్కుమార్ భైరతి రణగల్, భగీరా సహా పలు కన్నడ చిత్రాలలోను రుక్మిణి నటిస్తోంది. సేతుపతి సినిమా త్వరలో విడుదలకు రానుంది.

మనం మూవీ manammovie



## ప్రతిరోజూ పోరాటం చేస్తున్నా

షారుక్ ఖాన్ 'డంకీ' సినిమాలో తానేమీ అధిక మొత్తంలో పారితోషికం అందుకోలేదని తాప్సీ కామెంట్స్ చేసింది. పారితోషికం విషయంలో నటీనటుల మధ్య వ్యత్యాసం ఉంటుంది. ఇది అందరికీ తెలుసు. 'జుడ్వా 2', 'డంకీ' ప్రాజెక్టుల్లో నటించినందుకు పెద్ద మొత్తంలో రెమ్యునరేషన్ అందుకున్నానని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. కానీ, ఆ కామెంట్స్ లో ఎలాంటి నిజం లేదు. సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ని ఒక్కొక్కరూ ఒక్కోలా చూస్తారు. మా సినిమాలో షారుక్ ఖాన్ లాంటి పెద్ద హీరో ఉన్నాడు. ఇక వేరే స్టార్స్ ను ఎంచుకోవాల్సిన అవసరం ఏముంది ?, పైగా స్టార్ హీరో సినిమాలో అవకాశం ఇచ్చి మీ కెరీర్కు మేం సాయం చేస్తున్నాం, డబ్బుదేముంది అన్నట్లు మేకర్స్ మాట్లాడతారు. ఇలాంటి మాటలపై ప్రతిరోజూ నేను పోరాటం చేస్తున్నాను' అంటూ తాప్సీ చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ వైరల్ గా మారాయి.




## కంగువా ప్రీమియర్స్ కి మేకర్స్ కసరత్తులు

హీరో సూర్య హీరోగా రాబోతున్న చిత్రం 'కంగువా'. శివ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానున్న ఈ ఎపిక్ యాక్షన్ డ్రామా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే మేకర్స్ తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మొత్తానికి కంగువా పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఐతే, నవంబర్ 14, 2024న పాన్ ఇండియా రేంజ్ లో గ్రాండ్ గా రిలీజ్కు సిద్ధంగా ఉంది ఈ సినిమా. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మరియు కేరళలో మొదటి రోజు ఉదయం 4 గంటలకు కంగువా షోస్ ప్రారంభమవుతాయని చిత్ర నిర్మాతలు ప్రకటించారు. ప్రస్తుతం తమిళనాడులో షోటైమ్ ల కోసం అనుమతి కోరుతున్నారు. ఈ చిత్రంలో దిశా పటాని కథానాయికగా నటిస్తుండగా, బాబీ డియోల్ విలన్గా నటించారు. స్టూడియో గ్రీన్ మరియు యువి క్రియేషన్స్ నిర్మించిన కంగువా చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించారు. ఇప్పటికే, పార్ట్ 2, పార్ట్ 3 కథలు సిద్ధంగా ఉన్నాయని, కంగువా పార్ట్ 1 విజయం ఆధారంగా వాటిని తెరకెక్కించేలా ప్లాన్ చేస్తున్నామని నిర్మాత కేఈ జ్ఞానవేల్ చెప్పుకొచ్చారు.

## మట్కా కింగ్ ఎలా అయ్యాడు!



''మట్కా' చాలా శక్తిమంతమైన కథతో రూపొందింది. ఇందులో వాసుగా నా పాత్రను తీర్చిదిద్దిన తీరు.. ఆ ప్రపంచం చాలా కొత్తగా ఉంటాయి. ప్రేక్షకులు నా పాత్రతో కలిసి ప్రయాణిస్తారు. అన్ని వర్గాల వారికీ నచ్చే చిత్రమిది'' అన్నారు వరుణ్ తేజ్. ఆయన కథానాయకుడిగా నటించిన ఈ 'మట్కా'ను కరుణ కుమార్ తెరకెక్కిం చారు. విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి సంయుక్తంగా నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి కథానాయికలు. ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర ట్రైలర్ను కథానాయకుడు చిరంజీవి సామాజిక మాధ్యమాల వేదికగా శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. ''వాసు అనే వ్యక్తి ప్రయాణమే ఈ కథ. తను 1958లో చిన్నతనంలోనే శరణార్థిగా బర్మా నుంచి వైజాగ్కు వస్తాడు. అక్కడి నుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ 'మట్కా' కింగ్లా ఎలా మారాడనేది ఆసక్తికరం. ఓ విభిన్నమైన సినిమా చేయాలని ఎదురు చూస్తున్న టైమ్లో కరుణ కుమార్ ఈ కథ నా దగ్గరకు తీసుకొచ్చారు. దీంట్లో వాసు ఓ ఫైటర్గా కనిపిస్తాడు. చిరంజీవి ఈ ట్రైలర్ చూసి మాస్గా ఉందన్నారు. ఇది కచ్చితంగా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుంది. అభిమానుల్ని ఆనందప రిచే సినిమా అవుతుంది'' అన్నారు.''ఇది మంచి మాస్ ఎంట ర్టైనర్. వరుణ్ చాలా క్రేజీగా కనిపిస్తారు'' అని చిత్ర నిర్మాతలు రజనీ, విజేందర్ రెడ్డి అన్నారు.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్టార్ లైనప్లో భారీ అంచనాలు ఉన్న సినిమా 'స్పిరిట్'. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా మ్యూజిక్ వర్క్ స్టార్ట్ అయిన సంగతి తెలిసిందే. అయితే, మరోవైపు

## స్పిరిట్ కోసం భారీ సెట్!

ఈ సినిమా కోసం భారీ సెట్స్ ను కూడా డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఓ పోలీస్ స్టేషన్ కి సంబంధించిన సెట్ వేస్తున్నట్లు టాక్. ఐతే, ఈ వార్త పై ఇంకా అధికారికంగా అప్ డేట్ రావాల్సి ఉంది. అన్నట్టు ఈ సినిమా ఓ పవర్ ఫుల్ కాప్ స్టోరీగా రాబోతుంది. కాగా ప్రభాస్ పాత్ర పోలీస్ అయినప్పటికీ, కథలో మలుపులు కారణంగా ప్రభాస్ పాత్ర గ్యాంగ్ స్టర్ గా మారుతుందని.. భారీ వైల్ ఎలిమెంట్స్ సినిమాలో ఫుల్ గా ఉంటాయని తెలుస్తోంది. దాదాపు రూ.400 కోట్లకు పైగా బడ్జెట్ తో ఈ సినిమా తెరకెక్కనుంది. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని టి-సిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. మొత్తానికి సందీప్ రెడ్డి వంగా నుంచి మరో వినూత్న సినిమా రాబోతుందని తెలుస్తోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.